జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## మంత్రి ఓఎస్డీనా..
# మజాకానా?

- ప్యానెల్‌లో లేకున్నా ఆర్థిక మంత్రి ఓఎస్డీ భార్యకు ప్రమోషన్
- సప్లిమెంటరీ ప్యానెల్‌లో చేర్చి మరీ ప్రమోషన్
- ఒకేరోజులో వాయువేగంతో నడిచిన ప్రమోషన్ ఫైలు
- శరవేగంతో ఒక్కరోజులోనే ప్రమోషన్
- ౖగిలిన వారికి రెండు నె లల సమయం
- ప్యానెల్‌లో ఉన్నా ప్రమోషన్ రాకుండానే రిటైరైన వాళ్లు బోలెడు
- ఇప్పటికే వివాదంగా మారిన మంత్రి అచ్చెన్న సోదరుడి ప్రమోషన్ వ్యవహారం
- రిటైరయ్యే ముందురోజు డీఎస్పీ నుంచి అడిషనల్ ఎస్పీ ప్రమోషన్ ఫైల్
- దానికోసం హడావిడిగా 32 మందితో ప్రత్యేక జాబితా
- అందులో నాయుడుది 29వ పేరు
- దానితో ఆర్థికశాఖపై భారం
- తనకేమీ తెలియదన్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

(మార్తి సుబ్రహ్మణ్యం)

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దన్న సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరికను ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. గత జగన్ ప్రభుత్వంలో ఇలాంటి నిబంధనలకు విరుద్ధమైన చర్యలతో, ఆ ప్రభుత్వం అనతికాలంలోనే అప్రతిష్ఠపాలయింది. అలాంటి అపవాదు తమ ప్రభుత్వానికి రావద్దన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆవేదన.. ఆవేదనగానే మిగులుతోంది. దీనికి ఆర్థిక శాఖలో తాజాగా వెలుగుచూసిన ఓ అధికారిణి



ప్రమోషన్ వ్యవహారమే నిలువెత్తు నిదర్శనం.

ఆడిట్ శాఖకు చెందిన చెందిన మధురిమ అనే గ్రూప్-1 అధికారి.. మిగిలిన వారి మాదిరిగానే ప్రమోషన్ కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో తనకు ప్రమోషన్ రాలేదంటూ ఆమె కోర్టులో కేసు వేశారు. అది నడుస్తోంది. ఈలోగా ప్రభుత్వం మారింది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్ నియమితులయ్యారు. దానితో ఆయన సీటీవోగా ఉన్న ఓ అధికారిని తన ఓఎస్డీగా నియమించుకున్నారు. అంతవరకూ బాగానే ఉంది.

ఎప్పుడైతే ఆర్థికశాఖకు ఆ అధికారి ఓఎస్డీగా వచ్చారో, ఆ తర్వాతనే మధురిమ ప్రమోషన్ ఫైలు పంచకల్యాణి కూడా, ఈర్ష్యపడేంత వాయువేగంతో కదిలింది. ఒకేరోజులో ఫైలు కదిలింది. ఆమె కోసం సప్లిమెంటరీ ప్యానల్ తయారుచేశారు. కార్యదర్శుల స్థాయిలోని ఐఏఎస్‌లూ ఆమెకు అనుకూలంగా సంతకాలు చేశారు. అంతే.. ఆమెకు ప్రమోషన్ ఖరారయి.. కోరుకున్న వ్యవసాయశాఖలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి (ఏఓ)గా నియమితులయేందుకు రంగం సిద్ధమయింది. ఎందుకంటే సదరు మహిళా అధికారి.. ఆర్థికమంత్రి గారి ఓఎస్డీ భార్య కాబట్టి! ఇప్పుడు ఈ ప్రమోషన్ వ్యవహారం అధికార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

సాధారణంగా ఒక అధికారికి ప్రమోషన్ రావాలంటే, దానికి చాలా పెద్ద ప్రక్రియనే మిగతా.. 2లో

## హరితాంధ్రప్రదేశ్ కోసం
# అడుగేద్దాం..

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం వస్తే అదే నిజమైన స్వర్ణాంధ్రప్రదేశ్
- మొక్క లేకపోతే మానవ మనుగడే లేదు... చెట్టు లేకపోతే జీవరాశుల చరిత్రే ఉండదు
- 175 నియోజకవర్గాల్లో నగర వనాల ఏర్పాటు... నీటి వనరులు, సహజ వనరుల పరిరక్షణ
- ప్రకృతి ప్రజల ఆస్తి.... దాన్ని అందరం కాపాడుకోవాలి
- ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండు మొక్కలు అయినా నాటాలి...చెట్లను పెంచాలి
- ఎర్రచందనం స్మగ్లర్లకు హెచ్చరిక... అడవిలో కాలు పెడితే సంగతి తేలుస్తాం
- పచ్చదనం, చల్లదనం కోరుకుంటూ... మొక్కలు పెంచకపోతే ఎలా?
- వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మంగళగిరి,మహానాడు:

"హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం" అన్న సమున్నత లక్ష్యంతో భవిష్యత్ లో రాష్ట్రంలో



50 శాతం విస్తీర్ణం గ్రీన్ కవర్ వచ్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వనమహోత్సవం-2024 సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వద్ద మిగతా.. 4లో

## హైదరాబాద్ నగర అభివృద్ధికి బడ్జెట్‌లో 10వేల కోట్లు

- యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం
- వాటికి పూర్తి స్థాయిలో నిధులు
- రక్షణ పట్ల ఇది మా ప్రభుత్వం నిబద్ధత
- ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు లైసెన్స్‌లు తీసుకోండి
- గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి
- ఒప్పందం మేరకు ఉద్యోగులకు వేతనాలు చెల్లించండి
- పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగిన

2లో



HCSC సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై పారదర్శకంగా దర్యాప్తు వేగవంతం

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆధ్వర్యంలో విచారణ
- జిల్లాలోని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు ఘటనా స్థలం సందర్శన
- దర్యాప్తు వేగవంతం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ

గుడ్లవల్లేరు,మహానాడు:

శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలోని వసతి గృహంలో జరిగిన ఘటనపై మిగతా.. 2లో

## హైదరాబాద్‌లో మరో జూ పార్క్

- అనంతగిరిలో నేచర్ వెల్ నెస్ సెంటర్
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల హెల్త్ హబ్
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు
- రామప్ప గుడి ఆకృతిలో కీసరగుట్ట ఆలయ పునర్నిర్మాణం
- పర్యాటకులను ఆకట్టుకునేందుకు కొత్త పాలసీలు
- హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక ఫోకస్
- స్పీడ్ ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

4లో



## పెమ్మసాని గారు .. మా చిరు వ్యాపారుల వేదన వినండి.

అయ్యా.. మేము రోడ్డు పక్కన చిన్న చిన్న బండ్లు పెట్టుకొని ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న బడుగు జీవులం మేము.. నిరుపేదలం మేము నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి మేము సైతం అంటూ ఓటు వేసాము ..మెరుగైన జీవితం కోసం ఆశించాము. గత ప్రభుత్వంలో మా జీవనం చిందర బంధర అయింది అని కొత్త ప్రభుత్వానికి అండగా ఉన్నాము ..అయితే ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది రోజుల్లోనే మాపై ఎందుకు ఈ దౌర్జన్యకాండ మేము గుంటూరు పట్టణంలో రోడ్ల పక్కన తోపుడు బండ్లు ..చిన్నచిన్న బల్లలతో చిన్నచిన్న గుడారాలు కట్టుకొని ఫుడ్ బిజినెస్ కాయలు బండ్లు ఆకుకూరలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాము.. గత వారం రోజులుగా మున్సిపల్ అధికారులు మమ్మల్ని రోడ్ల పక్కనుండి తీసేయించి ప్రతాపం చూపిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల కోసం పనిచేయాలి కదా ..ముఖ్యంగా పేదల బతుకులు బాగు చేయాలి ..పేదల కడుపు కొట్టకూడదు ..రోడ్ల పక్కన ఆక్రమణలలో ఉన్న భవనాలను వదిలేశారు ..పెద్దపెద్ద ట్రక్కులను పట్టించుకోవడం లేదు ..చిరు వ్యాపారులపై చిర్రెత్తిపోతున్నారు..ప్రజాప్రతినిధులారా మాపై కనికరించండి ..మీ గెలుపుకు మేము కూడా ఓటేసి అండగా ఉన్నాము గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో శాసన సభ్యురాలుగా ఉన్న గల్లా మాధవి గారు 51 వేల మెజారిటీతో గెలిచారంటే అందులో మేము కూడా భాగస్వాములమే అదే విధంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నజీర్ అహ్మద్ గారు గెలుపులో కూడా మేము సైతం అంటూ అండగా నిలిచాము ..ఇక ముఖ్యంగా కేంద్ర మంత్రివర్యులు గుంటూరు పార్లమెంట్ సభ్యులు యువ పారిశ్రామికవేత్తలైన పెమ్మసాని చంద్రశేఖర్ గారికి మా హృదయపూర్వక విన్నపం అయ్యా మీరైనా మమ్మల్ని పట్టించుకోండి మా బాధలు చూడండి ..మా బతుకులు రోడ్డు మీద పడవేశారు ..మున్సిపల్ అధికారులుచేస్తున్న చిరు వ్యాపారుల రోడ్ల పక్కన బండ్ల తొలగింపు మా జీవితాలను చిందర బందరు చేచారు ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే పేదలపై ఎందుకు ఇంత ఆగ్రహం ..గత ప్రభుత్వంలో చోటామోటా వైసిపి నాయకులు కాసులకు కక్కుర్తి పడి రోడ్ల పక్కన కంటైనర్లు పేటెంచారు వాటిపై మాత్రం మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడం లేదు ..పొట్టకూటి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని తోపుడుబండ్ల మీద జీవితం సాగించే మాపై ఎందుకు అధికారుల ప్రతాపం అయ్యా కొత్త ప్రభుత్వం ఏర్పడింది మాకు రుణాలు ఇస్తారు.

మాకు అండగా ఉంటారు మా జీవితాలలో వెలుగులు నింపుతారని ఆశిస్తే ఇలా మమ్ములను రోడ్ల పక్కన నుండి తరిమి వేసి మా వ్యాపారాలను అడ్డుకొని మా కొడుకు కొట్టడం ఎంతవరకు సరైనది పాలకులు ఆలోచించాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా మిమ్మల్ని వేడుకుంటున్నాము మానవతావాదంతో మా జీవనానికి అండగా నిలబడని మేమంతా మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాము ఇట్లు వినయ పూర్వకంగా గుంటూరు చిరు వ్యాపారుల విన్నపం..

## ఐపిఎస్‌ల మెడకు
# జిత్వానీ ఉచ్చు

- అరెస్ట్ వెనుక పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని
- న్యాయవాదులతో ముంబై నటి జిత్వాని

విజయవాడ,మహానాడు:

మాజీ సీఎం జగన్ జమానాలో జరిగిన ముంబై నటి జిత్వానీ అక్రమ అరెస్టు, నిర్బంధం, బలవంతపై సంతకాల వ్యవహారం ముగ్గురు ఐపిఎస్ అధికారుల మెడకు



చుట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీనికి సంబంధించి జిత్వానీ తన న్యాయవాదులకు తన మిగతా.. 2లో



దేశం కోసం, ధర్మం కోసం, వికసిత్ భారత్ కోసం బీజేపీలో చేరండి

4లో



ఒకరు వేలంలో పాడుతున్నారు... మరొకరు దౌర్జన్యంగా లాక్కుంటున్నారు

5లో



జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?

5లో



ఘనంగా ఏబీ జన్మదినోత్సవ-షష్టిపూర్తి వేడుక

6లో

# హైదరాబాద్ నగర అభివృద్ధికి బడ్జెట్‌లో 10వేల కోట్లు

హైదరాబాద్,మహానాడు:

నగర అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనివిధంగా 10,000 కోట్లు బడ్జెట్లో కేటాయించామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కమల్లు అన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యాలయంలో Hcsc ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రార్ధన తెలుస్తుందని వివరించారు. భద్రత విషయంలో పోలీస్ శాఖకు వారికి అవసరమైన మేరకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

హైదరాబాద్ పట్టణంతోపాటు రాష్ట్రంలో భద్రత, అభివృద్ధి విషయంలో ఇది మా నిబద్ధత అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు లైసెన్సులు తీసుకోవాలని.. గ్రామీణ యువతకు ఉపాధి మంచి వేతనాలు ఇవ్వాలని సూచించారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు, రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా భద్రత విషయంలో చేస్తున్న కృషి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రూరల్ మోడల్గా నిలవాలని కోరారు.

ఫార్మల్ పోలింగ్ కే పరిమితం కాకుండా ఇన్ ఫార్మర్ పోలీసింగ్ పైన దృష్టి పెట్టిన పోలీసు ఉన్నతాధికారులను అభినందించారు. హైదరాబాద్ నగరం వేగంగా పెరుగుతున్నది.. సాఫ్ట్వేర్, ఫార్మా.. ఇతర ప్రధాన పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయని వివరించారు.

తెలంగాణ ఒక పట్టణ రాష్ట్రమని అభివర్ణించారు. హైదరాబాదులో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నారని వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని.. హైదరాబాద్ నగర విస్తరణకు పెద్ద సంఖ్యలో మౌలిక వసతులు కల్పించాలని మా ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించారు.

హైదరాబాద్ సిటీ కమిషనర్ ఆధ్వర్యంలో చురుకైన సంస్థ అయిన హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (HCSC) నిర్వహిస్తున్న ఈ జాతీయ భౌతిక భద్రత శిఖరాగ్ర సమావేశములో మీతో కలిసి పాల్గొనడం ఆనందాన్నిస్తుంది అన్నారు. వృత్తిపరమైన స్కిల్స్ డెవలప్మెంట్ కు తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ %డ% కంట్రోల్ సెంటర్ సరైన ప్రదేశంగా నేను భావిస్తున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీసు, రక్షణ, సామాజిక సేవ, వ్యాపారవేత్తలు, నిపుణులు మరియు ప్రభుత్వ సంస్థలు సంఘటితంగా ఒక సురక్షితమైన ప్రపంచం వైపు అడుగులు వేసేందుకు సమావేశం కావడం శుభ పరిణామం అన్నారు. ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విలువైన సమయాన్ని కేటాయించినందుకు ముందుగా అభినందనలు మీ అందరికీ ధన్యవాదాలు అన్నారు.

'పౌరులను సురక్షితమైన లక్ష్యం వైపు, సురక్షిత సమాజం వైపు సమ్మేళనం చేయడం' ఈ సెమినార్ ప్రధాన అంశం. వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో సమాజం సురక్షితంగా ఉండడం చాలా అవసరం. ఇందుకు సమాజంలోని పౌరులంతా ఒక స్పృహతో బాధ్యత స్వీకరించాలి. పరిసరాల భద్రతకు సంబంధించిన అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అనివార్యమైన ఈ డిజిటల్ యుగంలో భౌతిక భద్రత విషయంలో ఒక గొప్ప మార్పు



కోసం జరుగుతున్న ఈ చర్చలు మంచి ప్రయోజనాన్ని అందిస్తాయని నేను బలంగా విశ్వసిస్తున్నాను అన్నారు. మీరు ఎంచుకున్న అంశాలు ప్రస్తుత ఆర్థిక అభివృద్ధి మరియు మన తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణ పై ప్రత్యక్ష ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భౌతిక భద్రతా చర్యలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.

ఈ రోజుల్లో భౌతిక భద్రత పాత్రను పెద్ద సంఖ్యలో ఉన్న ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది వారి భుజాన వేసుకున్నారు. అంతేకాదు వీరు మన రాష్ట్రంలో ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు నాలుగు లక్షల మంది సిబ్బందితో, ఒక హైదరాబాదులోనే లక్ష మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో భద్రత, సురక్షితమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి సంకల్పంతో ముందుకు వెళుతుంది అన్నారు.

ప్రైవేటు సెక్యూరిటీ ఇండస్ట్రీ అనేది ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రతను అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్, ప్రైవేటు సెక్యూరిటీ ఇండస్ట్రీ ఇస్తున్న ఉపాధి ద్వారా మన రాష్ట్ర యువతకు అవకాశాలు లభిస్తున్నాయి అన్నారు. సమావేశానికి హాజరైన సంబంధిత ప్రభుత్వం అధికారులు పెద్ద సంఖ్యలో ఉపాధిని పెంపొందిస్తూనే సమాజంలో భద్రతను పెంపొందించే దిశగా బలమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలి.

ఈ సమావేశం ద్వారా గుర్తించిన అన్ని ప్రధాన సమస్యలను, ప్రభుత్వాధికారులు సిఫారసు చేసిన అంశాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఒక కార్యాచరణ ప్రణాళికతో రావాల్సిందిగా మీ అందరిని కోరుతున్నాను అని తెలిపారు.

సెక్యూరిటీ సిబ్బంది కనీస వేతనాల పైన దృష్టి పెట్టండి. దేశవ్యాప్తంగా అత్యుత్తమ కనీస వేతనాలతో సమానంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చర్యలు చేపడుతుంది.

మన రాష్ట్రంలో ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడంపై ప్రభుత్వ దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను నిర్ణీత సమయంలో ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం అన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీని ప్రొఫెషనల్ ఈవెంట్ నిర్వహణలో భాగస్వామ్యం చేసినందుకు హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌ను అభినందిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం సురక్షితమైనదిగా నిర్ధారించేందుకు మీరు చేస్తున్న ప్రయత్నం ఈ ఆడిటోరియంలోని నాలుగు గోడలు దాటి ముందుకు తీసుకువెళ్లాలని మీ అందరిని కోరుతున్నాను అన్నారు.

# గెలుపులో అందరి భాగస్వామ్యం ఉంది

- ఓర్పు, సహనంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- విశాఖ కార్పొరేట్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు

విశాఖపట్నం, మహానాడు:

ప్రజా ప్రభుత్వం విజయం సాధించడంలో అందరి భాగస్వామ్యం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ పట్టణానికి చెందిన కార్పొరేటర్లతో జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విజయానికి అందరం కలిసి పోరాడాం. కార్పొరేటర్లు ఓర్పు, సహనంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహజంగా కార్యకర్తలను విస్మరిస్తారు. అలా జరగకుండా చూడాలన్నారు. కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి నారాయణతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో రోజుకో మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు.

అదేవిధంగా ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు పనిచేయాల న్నారు. విశాఖ, అమరావతి, రాయలసీమలో పెద్దఎత్తున పెట్టు బడులు వస్తాయన్న మంత్రి.. ఇసుక విషయంలో నెల కొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

అనంతరం మంత్రి నారా లోకేష్ పార్టీ అనుబంధ విభాగాల సభ్యులతో సమావేశ మయ్యారు.

# ఐపిఎస్‌ల మెడకు జిత్వానీ ఉచ్చు

**(మొదటిపేజీ తరువాయి..)**

కేసుకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించారు.

అందులో భాగంగా నాటి నిఘా బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులు సారథ్యంలోనే తనపై కుట్ర జరిగిందని, ఆయన ఆదేశాలతోనే తనను ముంబై నుంచి ఎత్తుకొచ్చి, అక్రమంగా అరెస్టు చేశారని చెప్పారు. విటిపిఎస్ గెస్టు హౌస్‌లో తనపై జరిగిన దాడి, తన తండ్రితండ్రులను వేధించిన తీరు, తనతో బలవంతంగా సంతకం చేయించుకున్న వైనాన్ని ఆమె న్యాయవాదులకు పూసగుచ్చినట్లు వివరించారు.

నాటి విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీ పాత్రపైనా జిత్వానీ న్యాయవాదులకు వివరించింది. దీనితో ఈ కేసు మరింత జటిలమై, ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల మెడకు చుట్టుకునే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ముగ్గురుని ఒక ఏసీపీ స్థాయి అధికారి విచారించడం ఆసక్తికరంగా మారింది. కాగా అంతకుముందు జిత్వానీ.. ఆ ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబుకు వెల్లడించినట్లు చెబుతున్నారు.

న్యాయవాదులతో భేటీలో జిత్వాని కుటుంబం సభ్యులు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ముంబైలో జిందాల్‌పై కేసు ఉపసంహరించుకునేందుకు ఇక్కడ తనను అక్రమంగా కేసులో ఇరికించారని జిత్వాని చెప్పారు.

ఇబ్రహీంపట్నంలో నమోదు అయిన కేసులో వారు కొన్న స్టాంప్ పేపర్లు 2023లో కొనుగోలు చేసినవని చెప్పారు. ఈ మేరకు ముంబైలో సమాచారం సేకరించినట్టు జిత్వాని కుటుంబం పేర్కొంది. తన అక్రమ నిర్బంధం, అరెస్టు వెనుక పోలీసు అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని ఉన్నారని జిత్వాని చెప్పినట్లు తెలుస్తోంది.

తమను వేధించిన తీరును కూడా జిత్వాని కుటుంబ సభ్యులు వివరించారు. జిత్వానితో పాటు ఆమె తల్లి, తండ్రి కూడా విజయవాడకు వచ్చారు. మొత్తం కుటుంబంతో లీగల్ టీం మాట్లాడారు.

### కుట్ర వెనుక ఆ ముగ్గురు:న్యాయవాది నర్రా

పోలీసులు జత్వానీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారని జత్వాని న్యాయవాది నర్రా శ్రీనివాస్ తెలిపారు. స్టేట్‌మెంట్‌లో ముగ్గురు ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నీతో పాటు మరో ఇద్దరు అధికారులు ఇబ్బందులకు గురి చేశారని స్టేట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు.

"నటిపై ఎక్కడా ఎలాంటి కేసులు లేవు. 41ఏ నోటీసులు ఇవ్వాల్సిన కేసులో కుట్ర పూరితంగా పోలీసులు వ్యవహరించారు. సీనియర్ సిటీజన్లుగా ఉన్న నటి తల్లిదండ్రులను జైల్లో పెట్టి బెయిల్ రాకుండా చేశారు. దీని వెనుక ఎవరైనా ఉన్నారేమో పోలీసు విచారణలో తేలుతుంది. నటిపై ఫిర్యాదు చేసిన కుక్కల విద్యాసాగర్ చూపుతున్న అగ్రిమెంట్ కూడా కేసు పెట్టడం కోసం తయారు చేసిందే. నటి జత్వానీ, ఆమె తల్లి నుంచి స్టేట్ మెంట్ రికార్డ్ చేస్తున్నారు" అని వివరించారు.

### క్షమించేది లేదు : సీఎం చంద్రబాబు

ముంబై నటి వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అప్పటి పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రతిష్టను మంటగలిపిందన్నారు. తప్పు చేసిన పోలీసులు ఏ స్థాయిలో ఉన్నా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు. మహిళలు, ఆడబిడ్డల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గుడ్లవల్లేరు కళాశాలలో జరిగిన ప్రచారం పట్ల అంతా భయాందోళనలకు గురయ్యారని సీఎం చెప్పారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. అందరి సమక్షంలోనే ఇప్పటి వరకూ హాస్టల్ మొత్తం చేసిన తనిఖీ చేపట్టామని.. ఈ తనిఖీల్లో ఎలాంటి పరికరాలు లభించలేదన్నారు. అయినా దర్యాప్తు ఆపబోమని.. సమగ్ర విచారణ కొనసాగుతుందని సీఎం తెలిపారు. కొన్ని ప్రచారాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా, ధైర్యంగా ఉండాలన్నారు. తప్పు చేసిన ఎవరినీ తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

వైసీపీలో ఇమడలేక చాలామంది తమవైపు వస్తామంటున్నారని చెప్పారు. అయితే, అందరినీ కాకుండా.. మంచి వ్యక్తిత్వం ఉన్న వారినే చూసి తీసుకుంటామన్నారు. పార్టీకి, నేతలకు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండానే చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024


## గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై

# పారదర్శకంగా దర్యాప్తు వేగవంతం

(మొదటిపేజీ తరువాయి..)

అత్యంత పారదర్శ కంగా దర్యాప్తు వేగవంతం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

గుడ్లవల్లేరులోని శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల వసతి గృహంలో రహస్య కెమెరాలు దాగి ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై విచారించేందుకు శుక్రవారం ఉదయం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, న్యాయమూర్తి గాయత్రి దేవి, పెడన, పామర్రు, గన్నవరం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, బందరు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరరావు తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మంత్రి కొల్లు రవీంద్ర జరిగిన ఘటనపై మాట్లాడుతూ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహంలో కెమెరాలున్నాయనే ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘటనా స్థలికి వెళ్లి సమస్యను పరిశీలించాలని ఆదేశించారని తెలిపారు.

ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరం. పూర్తి స్థాయి విచారణకు ప్రభుత్వం ఐదుగురు మహిళా అధికారుల బృందాన్ని నియమించిందన్నారు. ఏవైనా రికార్డింగ్స్ సెల్ ఫోన్లలో ట్రాన్స్ ఫర్ అయ్యాయా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నామన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేదని, అనుమానాలున్న మాట వాస్తవమేనని మంత్రి తెలిపారు. ఆడ పిల్లల విషయంలో తప్పు చేయాలంటే భయపడేలా బాధ్యులపై చర్యలుంటాయని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని అందులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. తమకు ఎట్టి పరిస్థితుల్లోనైనా న్యాయం జరగాలని అంతవరకు కళాశాలకు వెళ్ళమని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు.

ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ గాని, కళాశాల యాజమాన్యం పైన గాని క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు.

కళాశాల యాజమాన్యంపై తమకు నమ్మకం లేదని, గత మూడు రోజులుగా ఈ సంఘటన తెలిసినప్పటికీ యాజమాన్యం తొక్కి పెడుతూ ఉందని, ఈ సంఘటన విషయమై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు వుంటాయని కళాశాల యాజమాన్యం బెదిరించారని విద్యార్థులు మంత్రి, అధికారుల దృష్టికి తెచ్చారు.

ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, మంత్రి, ఎస్పీ, జిల్లా శాసన సభ్యులతో కలసి కళాశాల ప్రిన్సిపాల్ బొర్రా కరుణ కుమార్, సహా కార్యదర్శి రామకృష్ణతో కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమై చర్చించారు.

ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులపై ఎలాంటి ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని సూచించారు. పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకపోవడం లేదా సర్టిఫికెట్ల జారీ నిలిపివేయడం లాంటివి చెయ్యొద్దని సూచిస్తూ కళాశాల యాజమాన్యం చేత అక్కడికక్కడే విద్యార్థులకు సర్క్యులర్ జారీ చేయించారు.

జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇందులో అందరూ మహిళా పోలీసు అధికారులే ఉన్నారన్నారు. గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ. రమణమ్మను ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు.

ఆమెతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఐటీ కోర్ ఎస్సై మాధురి, కమ్యూనికేషన్ పోలీస్ సిబ్బంది నలుగురుతో కలిపి ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు.

ఈ విచారణ శాస్త్రీయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ కేసులో ప్రస్తుతానికి ఎవరైతే బాధ్యులుగా విద్యార్థిని, విద్యార్థి పేరు చెబుతున్నారో వారి సెల్ ఫోను, లాప్టాప్ లను స్వాధీనం చేసుకున్నామని దాంట్లో ప్రతి చిత్రాన్ని, డాక్యుమెంట్ను శాస్త్రీయబద్ధంగా పరిశీలించడం జరుగుతుందన్నారు.

దాంట్లో ఏ చిన్న మెటీరియల్ గాని ఏ వీడియో గాని ఉన్న యెడల దాన్ని గమనించి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవి ఎంత తీవ్రంగా చర్యలు ఉంటాయంటే అలాంటి పనులు ఇకమీదట ఎవరు చేయడానికి సాహసించకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా ఈ విచారణ ఎన్ ఎల్ జె డి( నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్) పరికరం ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఇక్కడున్న పరిస్థితుల దృష్ట్యా పోలీసు యంత్రాంగానికి కొంత వెసులుబాటు కల్పిస్తే అన్ని విధాల పరిశీలించి వాస్తవాలు వెలికి తీస్తామన్నారు. కళాశాల మొత్తాన్ని ఏమైనా రహస్య కెమెరాలు ఉన్నాయేమో తనిఖీ చేస్తామన్నారు.

రహస్య కెమెరాలపై ఏ విద్యార్థికైనా ఎలాంటి సమాచారం ఉన్నా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం బాలికల వసతి గృహంలో విచారణ ప్రత్యేక అధికారి సీఐ రమణమ్మ, ఎస్సై పూర్ణ మాధురి నేతృత్వంలో పోలీసు బృందం 10 మంది విద్యార్థినులతో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలిసి స్నానపు గదుల్లో తనిఖీకి వెళ్లారు.

తనిఖీ అనంతరం వారు రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారులను కలిశారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహం వద్ద విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థినులకు చెప్పారు.

విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి విద్యార్థినులకు భరోసా కల్పించారు.

బాలికల వసతి గృహంలో ప్రతి ఫ్లోర్ కు మహిళా కానిస్టేబుల్లను ఇన్చార్జులుగా నియమిస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్రావు విద్యార్థులకు తెలిపారు. విచారణ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరుగుతుందని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థినులకు చెప్పారు.

# మంత్రి ఓఎస్డీనా.. మజాకానా?

**(మొదటిపేజీ తరువాయి..)**

ఉంటుంది. ప్రమోషన్ల కోసం ప్యానెల్ ఒకటి రూపొందిస్తారు. అందులో ముగ్గురు అధికారులు ఉంటారు. ప్రమోషన్లు ఇవ్వాల్సిన అధికారుల అర్హత, గుణగణాలను పరిశీలించిన తర్వాతనే, ఈ కమిటీ అధికారుల ప్రమోషన్ జాబితా విడుదల చేస్తుంది. ప్రస్తుతం మరో 5 నెలల వరకూ ప్యానెల్ లేదు. అయితే.. మధ్యలో అవసరం అనుకుంటే సప్లిమెంటరీ ప్యానెల్ తయారుచేసుకునే వెసులుబాటు ఉంది. ఇప్పుడు ఈ సప్లిమెంటరీ ప్యానెల్ ప్రక్రియనే, మంత్రిగారి ఓఎస్డీ భార్యకు వరంగా పరిణమించింది.

సప్లిమెంటరీ ప్యానెల్ ద్వారా ఆమెకు ప్రమోషన్ ఇచ్చినప్పటికీ, అసలు ప్యానెల్‌లో ఆమె పేరు లేకపోవడమే ఇక్కడ మరో ఆశ్చర్యం. నిజానికి ప్రమోషన్ ప్యానెల్ ప్రక్రియ దాదాపు రెండు నెలల పాటు కొనసాగుతుంది. అసలు ప్యానల్‌లో పేరున్నప్పటికీ, ప్రమోషన్ రాకుండానే రిటైరయ్యేవారి సంఖ్య బోలెడు. కానీ ఆశ్చర్యంగా ఓఎస్డీ గారి భార్య ఫైలు మాత్రం.. ఒకేరోజులో వాయివేగంతో నడిచి, సంతకాల ప్రక్రియ పూర్తి చేసుకోవడం విశేషం.

తనకు ప్రమోషన్ రాకుండా అన్యాయం జరిగిందంటూ, ఆమె గతంలో కోర్టులో పిటిషన్ వేశారు. అయితే అంతకుముందే ప్రమోషన్లపై స్టే ఉంది. ఈ క్రమంలో ఆమె తాను వేసిన పిటిషన్‌ను తాజాగా ఉపసంహరించుకున్నట్లు చెబుతున్నారు.

దీనిపై ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వివరణ కోరగా.. ఇలాంటి ఫైళ్లన్నీ నా దాకా రావు. అవన్నీ సెక్రటరీల స్థాయిలోనే జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కేశవ్ ఎప్పుడూ వ్యవహరించడు. మీరు చెప్పే అధికారిణి నా ఓఎస్డీ భార్య అన్న విషయం కూడా నాకు తెలియదు' అని వ్యాఖ్యానించారు.

కాగా ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సోదరుడు, విశాఖ స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కింజరాపు ప్రభాకర్‌నాయుడు ప్రమోషన్ వ్యవహారం కూడా వివాదాస్పందగా మారింది. ఈనెల 31తో డిఎస్పీగా రిటైర్ కానున్న ప్రభాకర్ నాయుడుకు, అదేరోజు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ ఇచ్చి రిటైర్మెంట్ చేయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు సోషల్‌మీడియా వార్తలతో వివాదంగా మారింది.

ఆయన ఒక్కరి కోసం ఏకంగా 32 మందిని అడిషినల్ ఎస్పీలుగా ప్రమోషన్ ఇవ్వడం వల్ల, ప్రభుత్వంపై ఆర్థికభారం పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అడిషినల్ ఎస్పీగా రిటైరయితే వచ్చే బెనిఫెట్ల భారం ఖజానాపై పడుతుందని ఆర్థికశాఖ స్పష్టం చేసినప్పటికీ, మంత్రి అచ్చెన్నాయుడు వినకుండా సోదరుడి కోసం పట్టుపడుతున్నారన్న వార్తలు ప్రభుత్వానికి అప్రతిష్టగా మారాయి. ఈ వార్త ఇప్పుడు ప్రధాన మీడియాలో కూడా ప్రముఖంగా రావడంతో ప్రమోషన్ల వ్యవహారం చర్చనీయాంశమయింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024

# విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి
- మాజీ సీఎం జగన్ ట్వీట్



విజయవాడ,మహానాడు:

చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతిపక్షపార్టీపై బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వ పెద్దలు, యంత్రాంగం అంతా మునిగిపోయి పాలనను గాలికొది లేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ సహా గవర్నమెంటు రెసిడెన్షియల్ స్కూళ్లలో కలుషితాహారం కారణంగా వందలమంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నా, వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందన అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి కొడుకే విద్యాశాఖ మంత్రి కావడంతో అసలు ఏమీ జరగలేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పిల్లలకు నాణ్యతతో, రోజూ ఒక మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద పథకాన్నీ అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారు.

మరోవైపు గుడ్లవల్లేరు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు పెట్టినట్టుగా వస్తున్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. విద్యార్థుల జీవితాలను అతాకుతలంచేసే ఘటన ఇది. చంద్రబాబుగారూ ఇకనైనా మేలుకోండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి, వారి భవిష్యత్తును పణంగా పెట్టకండి.

# ఐపిఎస్ రాణా నాపై తప్పుడు కేసు పెట్టారు

- నన్ను 15 మంది పోలీసులు కిడ్నాడ్ చేశారు
- పోలీసులకు అన్నీ చెప్పా
- మీడియాతో ముంబై నటి జిత్వానీ



విజయవాడ,మహానాడు:

పోలీసులను కలిసి వాంగ్మూలం ఇచ్చిన తర్వాత ముంబయి నటి కాదంబరి జెత్వానీ మీడియా ఎదుటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజాలు బయటికి రావాలన్న ఉద్దేశంతోనే విజయ వాడ వచ్చానని వెల్లడించారు. దేశంలో మంచి వాళ్లు ఉన్నారని, వారంతా తనకు మద్దతుగా నిలవాలని కోరారు.

తనపై అక్రమ కేసు నమోదు చేశారని ఆరోపించారు. నేను, నా కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం అని తెలిపారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిం చారని, అనేక రకాలుగా వేధించారని వివరించారు. వేధింపులకు సంబంధించి నా వద్ద ఉన్న అన్ని సాక్ష్యాధారాలను పోలీసులకు అందించానని వెల్లడించారు.

కుక్కల విద్యాసాగర్‌పై క్రిమినల్ కేసులు ఉన్నాయని స్పష్టం చేశారు. విద్యాసాగర్ పెళ్లి ప్రస్తావన తెచ్చాడని, కానీ అందుకు తాను వ్యతిరేకించానని చెప్పారు. దాంతో, విద్యాసాగర్ తనపై అసూయతో కక్షగట్టాడని ఆమె ఆరోపించారు.

ఈ క్రమంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో, పోలీసు అధికారి కాంతిరాణా టాటా నేతృత్వంలో తనపై తప్పుడు కేసు పెట్టారని వెల్లడించారు. తనను 10 నుంచి 15 మంది ఏపీ పోలీసులు కిడ్నాప్ చేశారని తెలిపారు. వారు తక్కువ స్థాయి అధికారులు అయ్యుంటారు. తన డివైస్‌లను స్వాధీనం చేసుకున్నారని వివరించారు.

ఈ వ్యవహారంలో పొలిటికల్ లీడర్లకు సంబంధం ఉందా అనేది విచారణలో తేలాల్సి ఉందని అన్నారు. ఇప్పటివరకు తాను చెప్పినవన్నీ నిజాలేనని కాదంబరి జెత్వానీ స్పష్టం చేశారు.

# అత్యాచార నిందితులకు మరణశిక్ష విధించేలా చట్టంలో మార్పులు

- రాజ్‌నాథ్ సింగ్




తిరువనంతపురం,మహానాడు:

కేరళలోని తిరువనంతపురంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. అత్యాచార నిందితులకు శిక్షలు మరింత కఠిన తరం చేసేలా ప్రభుత్వం సవరణలు చేసిందన్నారు. మరణశిక్ష విధించేలా చట్టంలో మార్పులు చేశాం. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల కేంద్రం కఠిన వైఖరి చూపిస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదని పేర్కొన్నారు.

## సహేతుక కారణాలు లేని మాతా శిశు

# మరణాలకు భాధ్యత వైద్యాధికారులదే

- మాతా శిశు మరణాలలో లోపాలు గుర్తిస్తే సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకుంటాం
- ప్రాణాపాయ పరిస్థితి వరకు ఉపేక్షించి జిజిహెచ్‌కు పంపడం సరికాదు
- ప్రభుత్వ వైద్యులకు జవాబుదారితనం ఉండాలి
- ఎన్‌టిఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

అమరావతి,మహానాడు:

సహేతుక కారణాలు లేని మాతా శిశు మరణాలకు వైద్యాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని మరణాలలో వైద్యుల లోపం గుర్తిస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని మాతా శిశు ఆరోగ్యం ప్రాణాపాయ పరిస్థితి వరకు తీసుకువచ్చి చివరి దశలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపడం సరికాదని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన వైద్యాధికారులను సూచించారు.కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఈ ఏడాది జూన్ నెలలో అనారోగ్య కారణాలతో సంభవించిన మాతా శిశు మరణాలపై కలెక్టర్ డా. జి. సృజన నిశితంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలపై తు.తు. మంత్రంగా సమీక్షలు నిర్వహించడం నిష్ ప్రయోజనమన్నారు. మరణాలకు గల కారణాలపై ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డ పుట్టి ఎదిగే వరకు అనుక్షణం కంటికి రెప్పల కాచి వారు అనారోగ్యపాలు పాడకుండా చూసేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి మరణాలు సంభవించడం బాధకరమన్నారు. మరణాలకు గల కారణాలను సమీక్షిస్తే ఎవరికివారు తమ తప్పేమిలేదని అంతా బాగానే చూసామని చెబుతు న్నారని మరణం కర్మ సిద్ధాతాం అన్నచందాన్న ఉందని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాతా శిశు మర ణాలకు కారణం ఒకరిపై ఒక్కరు చెప్పడం భవ్యం కాదన్నారు. అంతా బాగున్నప్పడు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి. అనే విషయం నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంద న్నారు. నాయ్యం జరగనప్పుడు సమీక్షలకు అర్థం ఉండద న్నారు. జూన్ మాసంలో ముగ్గురు తల్లులు ఒక శిశువు మరణించడం జరిగిందన్నారు. మరణించిన వారిలో వాసంతికి సంబంధించి 4 నెలలు గడిచినప్పటికి పోస్ట్‌మార్టం నివేదిక ఇప్పటికి ఇవ్వలేదని ఈ కేసుపై సమీక్ష ఎలా నిర్వహించాలో చెప్పాలన్నారు. ఇక నుండి ప్రతి కేసుపై పూర్తి సమాచారంతో సమీక్షకు హాజరుకావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యం చేయడంలో వచ్చే పేరు ప్రఖ్యాతలు ఒక మరణంతో దిగజారిపోతాయని గుర్తించుకవా లన్నారు. వైద్యాధికారులు సమిష్టి భాధ్యతతో జవాబుదారి తనంతో భాధ్యతలు నిర్వర్తించాలన్నారు.

నిరుపేదల్కెన కుటుంబాలకు చెందిన తల్లులు, శిశువులు ఉండడం బాధాకరమన్నారు. గర్భిణీ దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించి లోపాలను నివారించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగరాదన్నారు. మాతా శిశు మరణాలు పునరావృతం కాకూడదని, వైద్యుల నిర్లక్ష్యంతో మరణాలు సంభవించినట్లు గుర్తిస్తే సంబంధిత వైద్యాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు.

సమావేశంలో గత జూన్ మాసంలో విజయవాడ రూరల్ మండలం కె తాడేపల్లి చెందిన తుమ్మల సంధ్యారాణి, విజయవాడ అర్బన్ పరిధిలోని శాంతి నగర్ చెందిన యం. వాసంతి, జగ్గయ్యపేటకు మండలం గౌరవరంకి చెందిన బి. శ్రీదేవి, గంపలగూడెం మండలం తోటమూలకు చెందిన జి.పార్వతి కూమార్తె నిషితల మరణాలపై జిల్లా కలెక్టర్ సృజన సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.యం.సుహాసిని, జిజిహెచ్ వైద్యులు డా.ఆర్. సౌజన్య, డా. సబిత, డా. మదీన అహ్మద్, సిద్ధార్థా మెడికల్ కళాశాల వైద్యురాలు డా. ఎన్ సుమతి, డిస్ట్రిక్ ఇమ్యూన్నైజేషన్ ఆఫీసర్ డా. అమృత, డిప్యూటి డియం అండ్ హెచ్‌వో డా.జె హిందుమతి, టిబియంవో డా. పద్మావతి, ఫాగ్జి ప్రతినిధి డా. ప్రభాదేవి, పిహెచ్‌సి వైద్యులు డా. అనిల్ కుమార్,డా. పి.బార్గవి, ఐసిడిఎస్ సిడిపివో జి. మంగమ్మ సూపర్వైజర్లు, ఎన్‌యంలు, పాల్గొన్నారు.

# పార్టీ వీడుతామన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం

- వైయస్సార్‌సీపీ ఎంపీలు ఆళ్ల, పిల్లి స్పష్టీకరణ
- వైయస్సార్ కుటుంబం నాకు నీడనిచ్చిన కల్పవృక్షం
- పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రకటన
- నా రాజకీయ జీవిత ప్రయాణమంతా జగన్ తోనే
- వ్యక్తిగత అంశాలను రాజకీయాలతో ముడి సరికాదు
- ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



తాడేపల్లి,మహానాడు:

తాము పార్టీని వీడతామని వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వైయస్సార్‌సీపీ ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి స్పష్టం చేశారు. వైయస్సార్ కుటుంబం తనకు నీడనిచ్చిన కల్పవృక్షం అన్న పిల్లి సుభాష్‌చంద్రబోస్.. తాను ఆర్థికంగా కాకపోయినా విధేయతలో సంపన్నుడినే అని, తన రాజకీయ ప్రయాణం వైయస్సార్ కుటుంబంతోనే అని స్పష్టం చేశారు. ఒకరిద్దరు మినహా మిగిలిన ఎంపీలంతా పార్టీలోనే ఉన్నారన్న ఆయన, అనివార్య కారణాల వల్లే ఇక్కడికి రాలేకపోయారని చెప్పారు.

జగన్ విజన్ నచ్చే రాజకీయాల్లోకి వచ్చానన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, తన రాజకీయ జీవిత ప్రయాణం కూడా ఆయనతోనే అని, వ్యక్తిగత విషయాలను ఎప్పుడూ రాజకీయాలతో ముడి పెట్టడం సరికాదని తేల్చి చెప్పారు.

కాగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనకు జగన్ ఏనాడూ అన్యాయం చేయలేదని, అయినా తన మీద ఇలాంటి వార్తలు రావడం బాధాకరమని పిల్లి సుభాష్‌చంద్రబోస్ చెప్పారు. తాను నిరంతరం ప్రజలతోనే ఉంటానని, కాబట్టి ఎలాంటి సందేహాలున్నా నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ రకమైన వార్తల ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడడం సరికాదని ఆగ్రహించారు.

అధికారంలో లేకపోయినా.. పార్టీలోనూ, పదవుల విషయంలోనూ జగన్ ఎప్పుడూ తన ప్రాధాన్యత తగ్గించలేదని, అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. పదవుల కోసం తాను ప్రలోభాలకు లోనయ్యే వ్యక్తిని కానని వెల్లడించారు.

వైయస్సార్‌సీపీకి చెందిన 11 మంది రాజ్యసభ సభ్యుల్లో 10 మంది పార్టీ వీడుతున్నారన్న వార్తలను ఆళ్ల అయోధ్యరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒకరిద్దరు మినహా మిగిలిన ఎంపీలందరూ ఒకే తాటిపై ఉన్నారని ఆయన వెల్లడించారు. ప్రజలు తమ మీద ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పని చేస్తామని చెప్పారు.

సామాన్యుడి సంక్షేమంపై అద్భుతమైన విజన్ ఉన్న జగన్‌గారితో కలిసి నడవాలనే తాను రాజకీయాల్లోకి వచ్చానని.. తన రాజకీయ జీవిత ప్రయాణమంతా ఆయనతోనే అని, అయోధ్య రామిరెడ్డి స్పష్టం చేశారు. ఏ పార్టీ కూడా ఈ తరహా ఫిరాయింపులను ప్రోత్సహించరాదన్న ఆళ్ల, మీడియా కూడా తప్పుడు వార్తలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడవద్దని కోరారు.

# ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులు

- 26 జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లుగా సీనియర్ ఐపీఎస్, ఐఏఎస్‌లు
- ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

అమరావతి,మహానాడు:

ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు 26 జిల్లాలకు సీనియర్ అధికారుల్ని నియమించింది.

**వివిధ జిల్లాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు వీళ్లే..**

ఎన్టీఆర్ జిల్లాకు సీసీఎల్ఏ జయలక్ష్మీ
విశాఖకు ఐటీ శాఖ కార్యదర్శి సౌరవ్‌గౌర్
ఏలూరుకు శశిభూషణ్
అనంతపురం జిల్లాకు కాంతిలాల్ దండే
పార్వతీపురం మన్యం జిల్లాకు కోన శశిధర్
పశ్చిమ గోదావరి జిల్లాకు బాబు
సత్యసాయి జిల్లాకు యువరాజ్
చిత్తూరు జిల్లాకు ఎంఎం నాయక్
కర్నూలు జ్లిలాకు హర్షవర్ధన్
నంద్యాల జిల్లాకు పోలా భాస్కర్
శ్రీకాకుళం జిల్లాకు ప్రవీణ్‌కుమార్
బాపట్ల జిల్లాకు ఎంవీ శేషగిరిబాబు
అల్లూరి జిల్లాకు కన్నబాబు
తిరుపతి జిల్లాకు సత్యనారాయణ
విజయనగరం జిల్లాకు వినయ్ చంద్
అన్నమయ్య జిల్లాకు సూర్యకుమారి
పల్నాడు జిల్లాకు రేఖా రాణి
కాకినాడ జిల్లాకు వీరపాండియన్
నెల్లూరు జిల్లాకు హరికిరణ్
అనకాపల్లి జిల్లాకు చెరుకూరి శ్రీధర్
ప్రకాశం జిల్లాకు గంధం చంద్రుడు
కడప జిల్లాకు కేవీఎన్ చక్రధర్ బాబు
తూర్పుగోదావరి జిల్లాకు హరినారాయణ,
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు లత్కర్ శ్రీకేశ్ బాలాజీరావు
కృష్ణా జిల్లాకు విజయరామరాజు
గుంటూరు జిల్లాకు మల్లిఖార్జున

# కాంగ్రెస్ ప్రభుత్వం కక్షతో అభివృద్ధిని అడ్డుకుంటోంది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, మహానాడు:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని, 10 వేల కోట్ల విలువ చేసే 34,511 ఎస్డీఎఫ్ పనులను రద్దు చేయడమే దీనికి నిదర్శమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్ళడం గర్హనీయం. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ఠ. గత అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ వివరాలను బయటపెట్టింది. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మంజూరైన అనేక పనులను నిలిపివేయడంతో పాటు, ఇప్పటికే ప్రారంభమైన అనేక పనులను తదుపరి ఉత్త ర్వులు వచ్చే వరకు కొనసాగించొద్దని మధ్యంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాదాపు పూర్తి కావొస్తున్న ప్రాజెక్టులకు సైతం బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది.

రాష్ట్రంలోని దాదాపు ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల తదితర శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రక్రియకు ఆటంకం కలిగింది. దీంతో ఎంతో మంది ఉపాధి కూడా కోల్పోతున్నారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక అజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి కొత్త పనులను చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవని ఇప్పటికే తేలిపోగా, మంజూరైన పనులను పూర్తి చేసే కనీస నైతిక బాధ్యత కూడా లేదని పనుల రద్దుతో స్పష్టమైంది.

కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి నిరోధకులుగా ముఖ్యమంత్రి వ్యవరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గాలకు కేటాయించిన ఎస్డీఎఫ్ నిధులను ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. అయితే, ఈ నిధుల నుండే మార్చి నెలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మంజూరు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు ఇచ్చి తన కురచ బుద్ధిని, పక్షపాత ధోరణిని చూపింది. కాంగ్రెస్ పార్టీ గెలవని నియోజకవర్గాలపై కక్షతో ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించకపోవడం దుర్మార్గం.

నిధులు కేటాయించకపోగా పురోగతిలో ఉన్న పపనులకు సైతం నిధులు నిలిపివేయడం మరో దుర్మార్గం. ఇప్పటివరకు రద్దు చేసిన ఎస్డీఎఫ్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో ఒక సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదు. జిల్లా కలెక్టర్లు, అధికారులు సైతం రద్దు చేసిన పనులకు సంబంధించి ఎలాంటి సమీక్షా జరపలేదు. కనీసం పురోగతిలో ఉన్న పనుల నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడంలో విఫలమయ్యారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ. ఈ ప్రక్రియలో ప్రజల అవసరాలు మారవు. మారేది కేవలం ప్రభుత్వాలు మాత్రమే. గత ప్రభుత్వ ఆనవాలు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి తన అనాలోచిత చర్యలతో తన ఆనవాలునే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థ పూరిత రాజకీయాలు చేయడం పక్కనపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలి. గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అవి ప్రజల అవసరాల కోసమే కాబట్టి ఆ పనులను పూర్తి చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024





# దేశం కోసం, ధర్మం కోసం, వికసిత్ భారత్ కోసం బీజేపీలో చేరండి

- పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ, మహానాడు:

దేశం కోసం, ధర్మం కోసం, వికసిత్ భారత్ కోసం భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ అధ్యక్షతన ఇక్కడి భవానీపురం ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా సదస్యత అభియాన్ కార్యశాల జరిగింది. ముఖ్య అతిథులుగా పురందేశ్వరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ పూస రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడారు. ముందుగా వన మహోత్సవం సందర్భంగా మొక్క నాటారు.

ఒక ఉద్యమంగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.

ఇంకా ఆమె ఏమన్నారంటే.. భారతీయ జనతా పార్టీ ప్రతి ఆరేళ్ళకొక సారి కొత్త సభ్యత్వాలను తీసుకుం టుంది. 2014న కార్యకర్తల కృషి ఫలితంగా దేశ వ్యాప్తంగా 11 కోట్ల మంది సభ్యుల్ని పార్టీలో చేర్చాం. 2019లో మధ్యంతర సభ్యత్వ నమోదులో రెండున్నర కోట్ల మందిని అదనంగా చేర్చి బీజేపీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేశారు. కార్యకర్తల పని విధానమే బీజేపీకి బలమన్నారు.

ఏపీ అభివృద్ధికి పార్టీ సంపూర్ణంగా అంకితమై ఉన్నదని, పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు వివరించి, సర్వ స్పర్శి సర్వ వ్యాప్తి ధ్యేయంగా పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్‌గా కంటుబుక్త శ్రీనివాస్, సహ ప్రముఖ్‌లుగా రాయలసీమ నుండి పి.పద్మావతి, కృష్ణా జోనల్ నుండి బలివాడ శివకుమార్ పట్నాయక్, గోదావరి జోనల్ నుండి మోడేపల్లి నాగు, ఉత్తరాంధ్ర నుండి పల్లి శ్రీనివాసులు నాయుడులను ప్రకటించారు. జిల్లాల్లో ప్రముఖులను నియమించి లక్ష్యాన్ని ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# హరితాంధ్రప్రదేశ్ కోసం అడుగేద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

ఎకో పార్కులో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వనమహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల చేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిజ్ఞ చేయించారు. చిన్నారుల భవిష్యత్తే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ఈ నేపథ్యంలోనే వన మహోత్సవ ప్రతిజ్ఞ చిన్నారుల చేత చేయించడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. అందరం హరిత యజ్ఞంలో పాలుపంచుకుందాం.. ప్రతి ఇల్లు, ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

ఇక నుంచి ఎక్కువ మొక్కలు నాటిన వారిని గుర్తించి అలాంటి వారికి ఆగస్టు 15, జనవరి 26 న అవార్డులు అందించి ప్రోత్సహిస్తామని సభాముఖంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పర్యావరణం మక్కువ ఎక్కువన్నారు. అందుకనే పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చెట్లు నాటాడు. ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడు. మరి నేడు రాష్ట్రం మొత్తం బాధ్యత తీసుకున్నాడు. అందరం ఆక్సీజన్ తీసుకుంటాం, కానీ ఆక్సిజన్ ఇచ్చే చెట్టును మాత్రం పెంచాలని ఆలోచించమన్నారు.

కనీసం సంవత్సరానికి ఒక్కొక్కరు ఒక్కొక్కటి లేదా రెండు చెట్లు నాటితే దాదాపు 10కోట్ల చెట్లు అవుతాయని తెలిపారు. ఈ ఏడాది లక్ష్యం ఒక కోటి చెట్ల నాటడమని, కోటి మొక్కలు నాటితే 0.33 శాతం గ్రీన్ కవర్ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఇది ఒక ఉద్యమంలా తీసుకోవాలని తెలిపారు.

తొలిసారిగా 1950లో నాడు కేంద్రమంత్రిగా ఉన్న వ్యక్తి వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అప్పటి నుండి మనందరం పాటిస్తున్నామన్నారు. తాను 30,40 సంవత్సరాల నుండి రాజకీయ నాయకుడిగా, ముఖ్య మంత్రిగా మొక్కల పెంపకం కార్యక్రమానికి పెద్దపీట వేశానని గుర్తుచేశారు. తన మనస్సుకు దగ్గరుండే కార్యక్రమం వన మహోత్సవం అన్నారు.

ఒకప్పుడు పాఠశాలల్లో గార్డెనింగ్ ఉండేది. కానీ నేడు అసలు గార్డెనింగ్ అన్నదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . తమ చిన్నప్పుడు స్కూల్ కు వెళ్లి దగ్గరలోని బావుల్లోని నీరు తెచ్చి మొక్కలకు పోసేవాళ్లమని తెలిపారు. ఈ సందర్భంగా మీరు ఎంత మంది మొక్కలకు నీళ్లు పోస్తున్నారని చిన్నారును నేరుగా ప్రశ్నించారు.

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం వస్తే అదే నిజమైన స్వర్ణాంధ్రప్రదేశ్ అని ఉద్ఘాటించారు. ఒకప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో ప్రారంభించాము. అప్పట్లో అదోక విప్లవం. ఆ తరువాత ఇంకుడు గుంతలను ప్రోత్సహించాం. అప్పుడు చాలా మంది నవ్వుకున్నారు. పడే ప్రతి వర్షపు చినుకును భూగర్భజలాలుగా మార్చాలి. భూమినే జలశయంలా మార్చినప్పుడు ఇబ్బందులనేవి ఉండవన్నారు.

గతంలో అడవులు చుట్టూ కందకాలు తవ్వించాము. అక్కడ పడిన వర్షపు నీరు కందకాల్లోకి చేరుతుంది.కందకాల మధ్యలో చెక్ డ్యాంలు కట్టడం జరిగింది. దీంతో నీరు ఎక్కడికక్కడ నిలిచి భూగర్భంలోకి వెళ్లి చుట్టూ ప్రక్కల భూగర్భజలాలు పెరుగుతాయి. అంతటి మంచి కార్యక్రమాలు నాడు చేశామని గుర్తుచేశారు.

మంగళగిరి ఎకో పార్క్, ఎయిమ్స్, బెటాలియన్ ఇవన్నీ అమరావతి రాజధాని నడిబొడ్డున ఉండటం గర్వకారణమన్నారు. ఎకో పార్కును చూస్తుంటే ఎటు చూసినా పచ్చదనం అలుముకుని సుందరంగా ఉంది, కళ్లకు ఇంపుగా ఉంది. ఇక్కడే ఉండిపోవాలని అనిపిస్తుంది. మనస్సు ఆహ్లాదంగా ఉందన్నారు. ప్రతి రోజూ ఉదయం పార్క్ లో 300 మంది వాకింగ్ చేస్తున్నారు. వారి సంఖ్య 3వేలు కావాలన్నారు.

అమరావతి ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో హైదరాబాద్ లో గుట్టలు, కొండలు అలాంటి సమయంలో చెట్లు పెంచాం, రోజుకు లక్ష నుంచి 5 లక్షల వరకు మొక్కలు నాటాం. దీంతో నేడు ప్రపంచంలోనే హైదరాబాద్ గ్రీన్ సిటీగా గుర్తింపు పొందిందని వివరించారు. 2014లో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుట్టాం. అప్పుడు 50 శాతం గ్రీన్ కవర్ రావాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు.

రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ రావాలంటే 26 జిల్లాల్లోనూ మొక్కలు పెంచే కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలి. అందుకనే డ్రోన్ ల ద్వారా విత్తనాల బంతులను చల్లి మొక్కలు పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ చెట్లు పెంచే కార్యక్రమానికి మనందరం శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా సీఎం పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో నగర వనాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అక్కడ జపనీస్ టెక్నాలజీ మియావకీ అనే కార్యక్రమం ద్వారా ఒక హెక్టార్ లో మొక్కలు నాటి ఆదర్శంగా తీర్చిదిద్ది, ఆసక్తి ఉన్న వాళ్ల ద్వారా ఉద్యమంలా ముందుకు తీసుకువెళతామన్నారు. నరేగా నిధులను మియావకి కలపడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చున్న ఉప ముఖ్యమంత్రి సూచన చాలా బాగుందని ప్రశంసించారు. నేడు నదులు, వాతావరణం ఒకటేమిటి అన్ని విధాల కాలుష్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మరోపక్క అడవులను నరికి వేస్తున్నాం. మరికొంత మంది కాలువలను, చెరువులను కబ్జా చేస్తున్నారు. పట్టణాలు పెరిగిపోతుండటంతో కాంక్రిట్ మయమైపోతుంది. దీంతో పర్యావరణం పరంగా పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.

దీనివలన కరువు, కాటకాలు, భారీ తుఫాన్ లు వస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల క్లౌడ్ బరస్ట్ జరుగుతుంది. అంటే ఒకే ప్రాంతంలో కుండపోత వర్షం కురవడం జరుగుతుంది. ఇదే కేరళలో కూడా జరిగింది. ఇవన్నీ తప్పించుకోవాలంటే మొక్కలు నాటడమే పరిష్కారమని సూచించారు.

కార్యక్రమంలో కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు ఏసురత్నం, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఐఏఎస్ అనంతరాము, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ,ఇతర ఉన్నతాధి కారులు, శాఖాధికారులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్కూళ్లను దేశంలోనే

# ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- సౌకర్యాల కల్పనలో విద్యాకమిటీలు భాగస్వామ్యం వహించాలి
- ఇకపై ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్, సైన్స్ ఫేర్‌లు
- భీమిలి కస్తూర్బా స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ!

విశాఖపట్నం, మహానాడు:

భీమిలిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వతరగతి క్లాస్ రూమ్‌ను సందర్శించి అక్కడ పాఠ్యాంశాల బోధన, సౌకర్యాలపై విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు. వెలుపల చెప్పులు వీడి మంత్రి క్లాస్ రూమ్స్‌ను సందర్శించారు. క్లాస్ టీచర్లను గౌరవిస్తూ తమ పక్కనే కూర్చొని వివరాలు చెప్పాలని కోరారు. పరీక్షలు ఏ లాంగ్వేజిలో సులభతరంగా ఉన్నాయని అడిగారు. తెలుగులో మాట్లాడటం సులభంగా ఉంటుంది, పరీక్షలు ఇంగ్లీషులోనే రాస్తున్నామని తెలిపారు.

ఎలక్ట్రానిక్ బ్లాక్ బోర్డు ఉపయోగకరంగా ఉందా అని ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన రెమిడియల్ క్లాస్ రూమ్‌ను మంత్రి సంద ర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. మీ డ్రీమ్స్ ఏమిటి? జీవితంలో ఎటువంటి లక్ష్యాన్ని చేరుకోవాలని అనుకుంటున్నారని ప్రశ్నించిన మంత్రి, ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంటే సాధించేవరకు వదలకూడ దని అన్నారు. ఈ స్కూలు నుంచి ఇద్దరు విద్యార్థినులు ఐఐ టిలో సీట్లు సాధించడంపై మంత్రి అభినందించారు. విద్యార్థినులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఇక్కడకు సమీపంలోని పద్మనాభం కేజీబీవి స్కూలులో స్టూడెంట్- టీచర్ మెటీరియల్, స్టోరీ టెల్లర్, మైండ్ గేమ్స్ తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా 352 స్కూళ్లకు పంపుతున్నామని చెప్పారు.

ఇప్పటివరకు పాఠ్యాంశాలకు సంబంధించి 2వేల వీడియోలు తయారుచేశామని తెలిపారు. తర్వాత ఇన్నోవేషన్ క్లాస్ రూమ్ ను మంత్రి సందర్శించారు. అక్కడ భారత రక్షణ పరికరాలకు సంబంధించిన చిత్రాలను విద్యార్థినులు ప్రద ర్శించారు. ఆయా పరికరాల విశిష్టత ఏమిటని విద్యార్థినులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఇక్కడ మంచి లైబ్రరీ ఏర్పాటు చేశారంటూ సంతృప్తి వ్యక్తంచేశారు. రెడ్డీ ల్యాబ్స్ వారు అందజేసిన కెమికల్స్ ను పరిశీలించారు. అవి ఏమేరకు ఉపయోగకరంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. లోకల్ ఫర్ వోకల్ పేరుతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను మంత్రి లోకేష్ సందర్శించారు.

స్థానిక ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని విద్యార్థినులు తెలిపారు. కేజీబీవీలో బోధనా పద్ధతులు, సౌకర్యాలను ప్రిన్సిపాల్ కుమారి గంగ మంత్రికి వివరించారు. విద్యార్థినులతో కలిసి మంత్రి లోకేష్ ఫోటో దిగారు.

### మంత్రి దృష్టికి విద్యార్థినుల సమస్యలు

చివరిగా స్కూలు డార్మెటరీని మంత్రి లోకేష్ సందర్శిం చారు. అక్కడ సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. టాయ్ లెట్స్ ను పరిశీలించారు. విద్యార్థినులు సమస్యలు చెబుతూ తమకు ల్యాబ్ కెమికల్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్లేగ్రౌండ్ చిన్నదిగా ఉందని, పెద్ద ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలన్నారు. స్కూలుకు వచ్చే అప్రోచ్ రోడ్డు సరిగా లేదు, రహదారి సౌకర్యం కల్పించాలి. డార్మెటరీలో బెడ్స్ లేక ఇబ్బంది పడుతున్నాం. హెల్త్ కిట్స్ అందించాలి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆట్యా-పాట్యాలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్నాం. సౌకర్యాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తాం. క్రికెట్ లో గుజరాత్ వెళ్ళి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నామని విద్యార్థినులు చెప్పగా, మంత్రి లోకేష్ వారిని అభినందించారు.

ఇకపై రాష్ట్రంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్, స్పోర్ట్స్‌మీట్, సైన్స్ ఫేర్ నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థిను లకు అవసరమైన క్రీడా పరికరాల కిట్స్ కూడా అందజేస్తామని తెలిపారు. భీమిలి కస్తూర్భా స్కూలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేస్తాం. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

### విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

ప్రభుత్వ స్కూళ్ళలో విద్యాప్రమాణాల మెరుగుదల, సౌకర్యాల కల్పనలో విద్యా కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని మంత్రి లోకేష్ కోరారు. భీమిలి కేజీబీవీ స్కూలు విద్యాకమిటీ సభ్యులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్కూళ్లను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం, విద్యాకమిటీలు ఏర్పాటుచేసింది పెత్తనం చేయడానికి కాదు. ప్రభుత్వ స్కూళ్ళలో నాణ్యత పెంచాలి. అన్ని సమస్యలు ఒకే రోజు పరిష్కారం కావు. పాఠశాలల్లో టాయ్ లెట్స్ నిర్వహణ బాధ్యత మీదేనని చెప్పారు. ప్రత్యేకమైన యాప్ ద్వారా విద్యాకమిటీల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ను కూడా ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆయా స్కూళ్ళ ర్యాంకింగ్స్‌ను ఆన్ లైన్ పెడతాం. మన ప్రభుత్వంలో ఏదీ దాపరికం ఉండదు. అన్నీ పారదర్శకంగానే ఉంటాయని అన్నారు.

విద్యాకమిటీలు, టీచర్లు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనిచేయాలి. పెండింగ్ లో ఉన్న ఆయాల జీతాలు, కెమికల్ బిల్స్ చెల్లిస్తామని చెప్పారు. విద్యాకమిటీ చైర్మన్ చందవరపు కుమార్ మాట్లాడుతూ... భీమిలి కేజీబీవీ స్కూలులో కంప్యూ టర్ ల్యాబ్ ఏర్పాటుచేయాలి. విద్యార్థినులకు కాస్మొటిక్స్ చార్జీలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఇక్కడ స్కూలుకు ప్రహరీగోడ ఏర్పాటుచేయాలని విన్నవించారు.

# హైదరాబాద్‌లో మరో జూ పార్క్

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకోవాలని, వాటిలో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని సూచించారు.

స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశ మయ్యారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టూరిజం ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టియానా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్ తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు అటవీ ప్రాంతాలు, వైద్య సదుపాయాలన్నింటినీ పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రవాణాతో పాటు వసతి, పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయలు ఉండేలా కొత్త టూరిజం ప్యాకేజీలుండాలని చెప్పారు. కవ్వాల్, అమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, కొన్ని చోట్ల రాత్రి విడిది ఉండే కాటేజీలను నిర్మించాలన్నారు. పర్యాటకానికి అనువైన ప్రాంతాలన్నీ గుర్తించి, వేటిని ముందుగా అభివృద్ధి చేయాలనేది టూరిజం, దేవాదాయ, అటవీ శాఖ అధికారులు కలిసికట్టుగా నిర్ణయించాలని చెప్పారు.

కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదని, హరిత హెూటళ్లు, వసతి గృహాలు నిర్మించి వదిలేస్తే సరిపోదని, నిరంతరం వీటి నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులను ఆకర్షిస్తాయని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అందుకే కొత్తగా చేపట్టే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా టూరిజం అభివృద్ధి జరగాలని సీఎం స్పష్టం చేశారు.

హైదరాబాద్ బయట దాదాపు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ పార్క్ లో ఉంచాలని, అర్బన్ ఫారెస్ట్‌ని అభివృద్ధి చేయాలని చెప్పారు. జామ్ నగర్ లో అనంత్ అంబానీ 3 వేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని, అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్టిట్యూట్ తరహాలో నేచర్ వెల్ నెస్ సెంటర్ అక్కడ ఏర్పాటు చేయాలని చర్చించారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్రదింపులు జరపాలని, ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని అధికారులకు సూచించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అచ్చంగా టీటీడీ అనుసరించిన తరహాలోనే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ రాజ గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు అర్థంతరంగా ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. అలా ఆగిపోవడానికి వీల్లేదని, ఇప్పటివరకు ఏమేం అభివృద్ధి పనులు జరిగాయి.. ఇంకా ఏమేం అసంపూర్తిగా ఉన్నాయనే వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని ఆదేశించారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు, విడిది చేసేందుకు కాటేజీలు నిర్మాణాలకు దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతంగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దాలని చెప్పారు.

ప్రస్తుతం కీసర గుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా.. అచ్చం అదే నమూనాతో కీసరగుట్ట ఆలయాన్ని నిర్మించాలని చెప్పారు. అక్కడ ఉపయోగించిన శ్యాండ్ బాక్స్ టెక్నాలజీ జోలికి వెళ్లవద్దని.. ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీతో రామప్ప ఆలయ ఆకృతిలో యథా తథంగా కీసర ఆలయం పునర్మిర్మాణం చేపట్టాలని సూచించారు.

హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు. వివిధ దేశాల నుంచి వచ్చే వారికి వైద్య సేవలందించే వన్ స్టాప్ సొల్యూషన్ ప్యాకేజీలు రూపొందించాలని చెప్పారు.

ఆన్ లైన్ లోనే అన్ని సేవల వివరాలను అందుబాటులో ఉంచాలని, నేరుగా ఎయిర్ పోర్ట్ నుంచి హాస్పిటల్ కు వెళ్లి, డాక్టర్ల అపాయింట్మెంట్, ట్రీట్మెంట్ తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలని సూచించారు. దేశంలోనే అందరి దృష్టిని ఆకర్షించేలా హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు.

5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024

## శివాజీ మహారాజ్‌ను క్షమాపణలు కోరుతున్నా

- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, మహానాడు:

మహారాష్ట్రలోని మాల్వాన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణలు చెప్పారు. "నేను శిరస్సు వంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ ను క్షమాపణలు కోరుతున్నా" అని తెలిపారు. "ఛత్రపతి శివాజీ మహారాజ్ ను తమ ఆరాధ్యదైవంగా భావించి, ఈ ఘటనతో తీవ్రంగా బాధపడ్డ వారికి తల వంచి క్షమాపణలు చెబుతున్నాను. మన విలువలు వేరు. మనకు మన దైవం కంటే పెద్దది ఏమీ లేదు" అని ఆయన పేర్కొన్నారు.

## ఒకరు వేలంలో పాడుతున్నారు...
## మరొకరు దౌర్జన్యంగా లాక్కుంటున్నారు

- ప్రభుత్వ వాయిజ్యసముదాయాల నిర్వాహణలో కొందరి తీరుపై మంత్రి సీరియస్
- నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో అద్దెకు ఇచ్చిన 223 ప్రభుత్వ వాయిజ్య సముదాయాలు
- అసలైన పాటదారులు లేకపోవడంతో ఇటీవల 52 షాప్‌లు సీజ్ చేసిన అధికారులు
- మగ్ర డేటా సేకరించి త్వరలో అందరికీ న్యాయం చేస్తామన్న మంత్రి నారాయణ



నెల్లూరు,మహానాడు:

మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలోని ప్రభుత్వ దుకాణాలను ఒకరు పాటపాడుకుని దక్కించుకుంటే... మరొకరు రాజకీయ బలంతోనే, రౌడీయిజంతోనే వారి వద్ద నుంచి బలవంతంగా లాక్కుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు.

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజతో కలిసి ఆయా శాఖల అధికారులతో మంత్రి నారాయణ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. సీజ్ చేసిన దుకాణాలపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టి రెంట్ లకు ఇవ్వడం అనేది సాధారమన్నారు. దానిద్వారా ప్రభుత్వానికి కొంతమేర ఆధాయం చేకూరుతుందని తెలిపారు. నెల్లూరు మున్సిపాలిటీలో 223 షాపులను రెంట్‌కు ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఈ షాపులను ఒకరు దక్కించుకుంటే, మరోకరు రాజకీయ బలంతోనే, రౌడీయిజంతోనే లాక్కుంటున్నారని మంత్రి నారాయణ మండిపడ్డారు. దానిపై అధికారులు దాడులు నిర్వహించి 52 షాపులను క్లోజ్ చేసినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో పలువురు తనను సంప్రదించడంతో... ఆ విషయమై చర్చించేందుకు మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 20, 30 ఏళ్ల నుంచి ఆ షాపుల్లో ఉంటున్నవారిని వెళ్లిపో అనడం న్యాయం కాదని, అయితే 2011లో వచ్చిన 56, 68 జీవో ప్రకారం చట్టంలో ఆ మాదిరిగా లేదన్నారు. అయితే దీనిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని తెలిపారు. ఏళ్ల తరబడి ఆ షాపుల్లో ఉంటున్నారన్నారు.

రాష్ట్రంలో ఇదేవిధంగా ఉన్న అన్నీ షాపుల్లో ఎన్ని సంవత్సరాల నుంచి ఉంటున్నారని, తదితర వివరాలను వచ్చే నెల 15వ తేదీ లోపు సమగ్ర డేటాతో సేకరించామని చెప్పామన్నారు. అనంతరం ఎమ్మెల్యే, అన్నీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

న్యాయబద్దంగా ఉంటూ అదేషాపుల్లో వ్యాపారాలు చేసుకునే వారికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. మరో రెండు నెలల్లో ఈ విషయమై సమగ్ర నివేదికతో అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి నారాయణ తెలియజేశారు.

## ప్రాజెక్ట్‌ల భూసేకరణకు ప్రత్యేకంగా ఐ.ఏ.యస్ అధికారి

- సేకరణలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి
- మానవీయ కోణంలో పరిహారం
- ప్రభుత్వ నిబంధనలను కుడా పరిగణనలోకి తీసుకోవాలి
- బి ఆర్ యస్ ప్రభుత్వ నిర్వాహకంతోటే భూసేకరణలో అలసత్వం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



దేవాదుల,మహానాడు:

ప్రాజెక్ట్‌ల నిర్మాణాలకు గాను ప్రత్యేకంగా ఒక ఐఏయస్ అధికారిని నియమించ నున్నట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సదరు ఐ ఏ యస్ అధికారి రాష్ట్ర వ్యాప్తంగా భూసేకరణ ను పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రోజున దేవాదుల ప్రాజెక్ట్ పంప్ హౌస్ వద్ద నీటిపారుదల శాఖాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం ఆయన సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సితక్క లతో కలసి మీడియా సమావేశం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ లో అలసత్వం జరగడానికి బి ఆర్ యస్ ప్రభుత్వ నిర్వహకమే నన్నారు.ప్రాజెక్ట్ లకు డిజైన్ లు చేసి చేతులు దులుపుకొన్నారు తప్ప భూసేకరణను ఆ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు.

అప్పుడే భూసేకరణ జరిగి ఉంటే ఇప్పుడు ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు అవరోధాలు ఏర్పడేవి కావన్నారు.భూసేకరణలో ప్రజాప్రతినిధులు విధిగా పాలు పంచుకోవాలని ఆయన సూచించారు. రైతులు కుడా ఈ విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

అందుకు సంబంధించిన పరిహారం కుడా మానవీయ కోణంలో చెల్లిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ పరిధులను కుడా పరిగణనలోకి తీసుకోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## అప్పుడు రాతలు...ఇప్పుడు అడ్డగింతలు

- నాడు సుభాషితాలు..నేడు విమర్శలా?
- చెరువుల పరిరక్షణపై ఎందుకు రెండు నాల్కల ధోరణి
- హైడ్రాకు అడ్డుపడితే జనం చీత్కరించుకుంటారు
- మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం



హైదరాబాద్,మహానాడు:

"చెరువులే మన భాగ్యవనరులు" అని పత్రికల్లో మంత్రిగా వ్యాసాలు రాసిన హరీష్ రావుగారు..హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ కోసం ఆవిర్భవించిన హైడ్రాను ఆడిపోసుకోవడం విడ్డూరంగా ఉంది. నాడు చెరువుల పరిరక్షణపై సుభాషితాలు పలికి..ఇప్పుడు విమర్శలు చేయడం మీకే చెల్లింది.

"గంగాళంలా ఉండే చెరువులు తాంబాళంలా మారినయి... వాటిని తిరిగి గంగాళంగా మార్చుతాం" అన్న నాటి మీ మాటలను గుర్తు చేసుకోవాలి. చెరువుల పరిరక్షణపై రెండు నాల్కల మీ ధోరణిని విడనాడాలి. తొమ్మిదిన్నరేళ్ల అధికారం అనుభవించిన మీరు హైదరాబాద్ చెరువులు విధ్వంసానికి గురవుతుంటే మౌనం వహించారు. చెరువుల పట్టణంగా వర్ధిల్లిన హైదరాబాద్ లోని చెరువులను చెరబట్టిన కబ్జాకోరులు వాటిని చెంబులుగా మార్చినప్పుడు మీరు నిర్లక్ష్యం చూపారు.

మీ హయంలో రాజధానిలో వందలాది చెరువులు కనుమరుగయి..వర్షా కాలంలో వరద నీరు పోయే దారి, ఉండే దారి లేక ఏటా పదుల సంఖ్యలో ప్రజలను బలిగొన్నా మీరు పట్టించుకోలేదు. చెరువోద్ధారకులుగా చిత్రించుకునే మీ హయంలో హైదరాబాద్ చెరువులు సర్వనాశనం అయ్యాయన్న వాస్తవం అందరికి తెలుసు.

మిషన్ కాకతీయ పేరుతో హడావుడి చేసిన మీరు హైదరాబాద్ లో ఒక్క చెరువును కూడా కాపాడ లేదు. వాటి సర్వేను పూర్తి చేయకుండా, వాటి హద్దులు గుర్తించకుండా కుట్రపూరితంగా వ్యవహరించిన మీ తీరును రాజ్యంగ బద్ద సంస్థ కాగ్ 2020 లోనే తప్పుబట్టింది. మీ నిర్లక్షపు అనవాల్లను నివేదిక రూపంలో ప్రజల ముందుంచింది.

రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలకు కొమ్ముకాసి చెరువుల సహజ మరణానికి కారణమయింది మీ ప్రభుత్వమే.

హైదరాబాద్‌ని కాపాడే చెరువులను బతికించుకోకపోతే. . ఉక్కపోత, వేడి, వరదలే హైదరాబాద్ కు శాపంగా మారే ప్రమాదం ఉంది. ప్రకృతి ఆస్థులు, ప్రభుత్వ ఆస్థులు మిగిలితేనే హైదరాబాద్ కు భవిష్యత్తు. ఆ సదుద్దేశంతో మా ప్రభుత్వం హైడ్రాను ప్రారంభిస్తే...ఆదిలోనే మీరు అడ్డుకునే ప్రయత్నం చేయడం హైదరాబాద్ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకు పూర్తిగా విఘాతం కలిగించే అంశం.

అందుకే చెరువులను చెరబట్టిన పెద్దలను కాపాడే మీ ప్రయత్నాలను మానుకుని..హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణకు నడుంబిగించిన ప్రజా ప్రభుత్వానికి సహకరించాలి. హైడ్రాను సమర్ధించాలి. లేకపోతే హైదరాబాద్ ప్రజల చీత్కారాలకు గురి కాకతప్పదు.

## జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?

- ఇనార్బిట్ మాల్, రహేజా టవర్స్‌కి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?
- హైడ్రా అనేది ప్రతిపక్ష నాయకుల ఆస్తులను టార్గెట్ చేయడానికే పెట్టినట్లు ఉంది
- బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు?
- హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్,మహానాడు:

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించిన హైకోర్టు.. ముందుగా తప్పుచేసిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

10-20 ఏళ్ల క్రితం నిర్మాణాలను ఇప్పుడు ఎందుకు ముట్టుకుంటున్నారని హైడ్రా తరుపున హాజరైన ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్‌ను కూడా హైకోర్టు ప్రశ్నించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌లో పరిధిలో ఉన్న కావూరి హిల్స్ కాలనీలో ఉన్న కొన్ని నిర్మాణాలకు హైడ్రా ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విజయసేన్ రెడ్డి.. కేవలం కొన్ని నిర్మాణాలకు మాత్రమే నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అదే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇనార్బిట్ మాల్, రహేజా టవర్స్‌కి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ మహా నగరంలో లక్ష అనధికార నిర్మాణాలు ఉన్నాయి. వారందరికి నోటీసులు ఎందుకు జారీ చేయలేదు.. అసలు ఏ ప్రాతిపదికన నోటీసులు ఇస్తున్నారని హైకోర్టు అడిగింది. కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అని న్యాయమూర్తి ప్రశ్నించారు.

## వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, మహానాడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్యం ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు అయ్యి మొక్కలు నాటాలని, ఈ ప్రకృతిలో మానవుడి ప్రథమ లక్ష్యం పర్యావరణం పరిరక్షణ అని, ఖాళీ స్థలాల్లో వీరివిగా మొక్కలు పెంచి చెట్లను పరిక్షించుకుందాం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఏపీ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం 29వ డివిజన్ ఏటి అగ్రహారం, శ్రీరామ్ నగర్ లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ప్రతి ఇంటిని, ప్రతి ఊరును పచ్చదనంతో ఉండేలా ప్రజలం దరూ ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలని, నాటే ప్రతి మొక్క రేపటి తరాలను మనమిచ్చే విలువైన కానుకగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సుభాని, పలుపులేటి నరసింహారావు, కురంగి శ్రీను, అమృతరావు, రామ్ ప్రసాద్, మల్లె ఈశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ గడ్డం గ్యాంగ్.. నీలి చిత్రాలు!

- నిందితుడి వెనుక వైసీపీ నేత కొడాలి నాని అండ?
- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటన వెనుక విస్తుపోయే నిజాలు

(రమణ, మచిలీపట్నం)

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని గర్ల్స్ హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు పెట్టి, వీడియోలు తీస్తున్న ఘటన 2022 నుంచి ఉందన్న విమర్శలు ఉన్నాయి. అది నేడు వెలుగులోకి వచ్చింది. రెండేళ్ళుగా దాదాపుగా 300 పైన వీడియోలు తీసినట్టు తెలుస్తోంది. గర్ల్స్ హాస్టల్ లో కెమెరాలు పెట్టించిన విద్యార్థిని విజయ్‌గా గుర్తించారు. అతను వైసీపీ నేత కొడాలి నాని అనుచరుడి కొడుకు అని తేలింది. గర్ల్స్ హాస్టల్ లో ఉంటున్న ఒక విద్యార్థిని సాయంతో హిడెన్ కెమెరాలు పెట్టించి, బాయిస్ హాస్టల్ లో ఉంటున్న విజయ్ ఆ వీడియోలు తీసినట్టు తెలుస్తుంది. నా వెనుక కొడాలి నాని ఉన్నాడు, గెడ్డం గ్యాంగ్ ఉంది, ఏమైనా చేస్తా అంటూ, విజయ్ తరుచు బెదిరిస్తూ ఉండే వాడని తోటి విద్యార్ధులు చెప్తున్నారు. కొడాలి నాని అనుచరుల దారుణాలు బయట పడటంతో, విద్యార్ధులు ఆందోళనకు దిగారు. నిన్న ముంబై హీరోయిన్ ఘటన, నేడు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ఘటన చూసి నాడు జగన్ రెడ్డి ప్రభుత్వం మహిళలను దారుణంగా వేధించిందని దేశం మొత్తం విస్తుపోతోంది. కాగా, ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొడాలి నాని పాత్ర పై కూడా ఆరా తీస్తున్నారు. కొడాలి నాని పారిపోవటం వెనుక ఈ కేసు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 31, ఆగస్టు 2024

# నేరం రుజువైతే కఠిన చర్యలు తీసుకోండి

- గుడ్లవల్లేరు ఘటనపై కలెక్టర్, ఎస్పీలకు సీఎం ఆదేశం



అమరావతి, మహానాడు:
కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాలు పెట్టారనే అంశంపై జరుగుతున్న విచారణను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం ఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులను, మంత్రి కొల్లు రవీంద్రను, జిల్లా ఎమ్మెల్యేలను కళాశాలకు వెళ్ళాలని ఆదేశించారు. ఉదయం నుంచి అక్కడ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి విచారణ సాగుతున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆందోళనను, ఆవేదనను పరిగణలోకి తీసుకుని పటిష్ఠ దర్యాప్తు జరపాలని ఆదేశించారు.

రహస్య కెమెరాల ద్వారా వీడియోల చిత్రీకరణ జరిగిందన్న విషయంలో నేరం రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో...అంతే సీరియస్ గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలని ఆదేశించారు. ఆందోళనలో ఉన్న వారికి ఒక భరోసా కల్పించాలని సీఎం ఆదేశించారు. విద్యార్థుల ఫిర్యాదుపై యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందన్న ఆరోపణపైనా విచారణ జరపాలన్నారు.

కాలేజీ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే...నేరుగా తనకే పంపాలని ఆయన కోరారు. స్టూడెంట్స్ ఎవరూ అధైర్య పడవద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల పట్ల తప్పుగా ప్రవర్తించారని తేలితే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి తనకు ఘటనపై రిపోర్ట్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# 'గుడ్లవల్లేరు' నిందితులను కఠినంగా శిక్షించాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి డిమాండ్

విజయవాడ, మహానాడు:
గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సంఘటనకు బాధ్యులైన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భారతీయ



జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పురందేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాలలో గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్ ల్లో హిడెన్ కెమెరా ఘటన బాధాకరమైనది... ఎవరైతే ఈ ఘటనకు బాధ్యులో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కాగా, బీజేవైఎం రాష్ట్ర కార్యాశాలనుద్దేశించి పురందేశ్వరి మాట్లాడుతూ దేశంలో బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో బలం గా ఉంది. ఏపీ లో 2014 లోనే 27లక్షల మంది సభ్యత్వం జరిగింది. ఇప్పటికి 38లక్షల మంది సభ్యత్వంతో ఏపీ లో బీజేపీ పార్టీ ఉందన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించటం వల్లే మూడో పర్యాయం కూడా ప్రజలు బీజేపీ ని ఆశీర్వాదించారన్నారు.

సభకు అధ్యక్షత వహించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదులో బీజేవైఎం ఒక రికార్డు సాధించే విధంగా పనిచేస్తుందని ప్రకటించారు. బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవనీత్ కృష్ణారెడ్డి, ఎంవీఎస్కే రాజు, బీజేపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యశాలలో బీజేపీ హెడ్ క్వార్టర్ ఇంఛార్జి శివామకుటుం సభ్యత్వ నమోదు పై శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా పురందేశ్వరిని గజమాలతో యువమోర్చా నేతలు ఘనంగా సత్కరించారు.

# ఆడబిడ్డ తల్లిగా నన్ను భయాందోళనకు గురిచేసింది

**- ఏపీసీసీ చీఫ్ షర్మిల**



విజయవాడ, మహానాడు: గుడ్లవల్లేరు ఘటన తనను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే నిదర్శనమని విమర్శించారు. ఫాస్ట్రాక్ విచారణ జరిపి మరోసారి ఇలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాత్రూమ్ వీడియోలు బ్లాక్ చేయాలన్నారు. విద్యార్థినుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# ప్రతి ఒక్కరు 3 మొక్కలు నాటాలి

- వనమహోత్సవ వేడుకల్లో పిలుపునిచ్చిన మంత్రి నారాయణ
- కొత్తూరు వద్ద ఉన్న నగర వనంలో అట్టహాసంగా ఉత్సవం
- మనిషి మనుగడకు, జీవనానికి నీటి ఆవశ్యకత ముఖ్యం
- చెట్లను నరికేయడం వలన ఏర్పడుతున్న నీటి కొరత
- ఇండియాలో 21.7 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 23 శాతం, నెల్లూరులో 21.4 మాత్రమే గ్రీనరీ
- రాష్ట్రంలో పార్కులు, గ్రీనరి అభివృధికి కూటమి ప్రభుత్వం కృషి

నెల్లూరు, మహానాడు:
ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆంధ్ర రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరులో నగరవనంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో శుక్రవారం అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి నారాయణ హాజర య్యారు. భారీగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి వనమహోత్సవంలో భాగంగా నగరవనంలో భూమిపూజ చేసి మంత్రి మొక్కలు నాటారు.

అనంతరం నగరవనం ఆర్ట్ గ్యాలరిని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి తిలకించారు. నగరవనం అంతా కలియ తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. నగర వనానికి విచ్చేసిన పిల్లలతో, విద్యార్థులతో మంత్రి నారాయణ కాసేపు సరదా సరదాగా గడిపారు. పిల్లలతో కలిసి మంత్రి ఆటలాడారు, విద్యార్థులతో కలిసి మంత్రి నారాయణ భుజించారు. మంత్రి తమతో సరదాగా ఉండడంతో అక్కడికి విచ్చేసిన విద్యార్థుల ఆనందానికి హద్దులు లేకుండాపోయింది. మంత్రి నారాయణతో కలిసి సెల్ఫీలు దిగేందుకు పిల్లలు, పెద్దలు పోటీ పడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ వారందరికి ఇచ్చిన టోఫీలపై ఆటోగ్రాఫ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014 నుంచి 2019 సమయంలో నగర వనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామన్నారు. మనిషి బతకాలంటే నీరు, చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పాత్ర చాలా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇండియాలో 21.7 శాతం, ఆంధ్రలో 23 శాతం, నెల్లూరులో 25 శాతం గ్రీనరీ ఉందన్నారు.

నెల్లూరు జిల్లాలో గ్రీనరీని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దాని ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఉన్న ఆరు నగర వనాల డెవలప్‌మెంట్‌కు కలెక్టర్‌తో రివ్యూ చేపట్టనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధానిలో ఆరు పబ్లిక్ పార్కులు ఉన్నాయని, వాటి డెవలప్‌మెంట్‌కు కూడా వేగవంతంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. నెల్లూరులో ఉండే నగర వనాలు రాష్ట్రంలో నెంబర్ ఒన్‌గా ఉండేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో అధికారులు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్య మంత్రి ఆదేశాలతో వనమహోత్సవం అట్టహాసంగా జరిగిందన్నారు. నగరవనం 330 ఎకరాల్లో గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి నారాయణ ఆదేశాలతో ఏర్పాటు చేశామని చెప్పారు. 2019 ప్రభుత్వంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నగరవనం నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు. మళ్ళా చంద్రబాబు ముఖ్యమంత్రిగా, నారాయణ మంత్రిగా వంద శాతం పనులు పూర్తి అయ్యి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. మరో వారం రోజుల్లో మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరవనం ప్రారంభోత్సవానికి నోచుకోనుందన్నారు. తదనంతరం సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మంత్రిగా నారాయణ పార్కులు అభివృద్ధి చేశారని కొనియాడారు. కాలుష్యం వలన ప్రపంచం నాశనం అవుతుందని, చెట్లు నరికివేత వినాసానానికి మానవాళి కారణమన్నారు. ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. లేఅవుట్ల పేరుతో చెట్లు విచ్చలవిడిగా నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేఅవుట్లు వేస్తే పది పర్సెంట్ చెట్లు నాటే నిబంధన తీసుకురావాలని సోమిరెడ్డి కోరారు. మానవాళి భవిష్యత్ కోసం చెట్లు నాటవలసిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, డీఎఫ్ వో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా ఏబీ జన్మదినోత్సవ- షష్ఠిపూర్తి వేడుక





విజయవాడ,మహానాడు:
మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు 60వ జన్మ దినో త్సవం- షష్ఠిపూర్తి వేడుక, బంధుమిత్రుల అభినందనల మధ్య ఘనంగా జరిగింది. ఏబీ దంపతులను ఆయన తల్లి ఆశీర్వదించగా.. పలువురు ప్రముఖులు, సీనియర్ పాత్రికేయులు, బంధుమిత్రులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా మన ధైర్యానికి 60వ జన్మదిన శుభాకాంక్షలంటూ వెలసిన పోస్టర్లు చర్చనీయాంశమయ్యాయి. ఏబీతో తమకు ఉన్న అనుబంధం గురించి గుర్తు చేసుకున్న పలువురు ప్రముఖులు, ఆయన రిటైర్మెంట్ జీవితం సాఫీగా సాగిపోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ సృజన దంపతులు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, టీడీపీ నేత పట్టాభి, బీజేపీ మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం, షబ్లీతోపాటు, నలమోతు చక్రవర్తి తదితరులు ఏబీ దంపతులను సన్మానించారు. వివిధ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.













7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 31, ఆగస్టు 2024

## కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

- తప్పిన పెద్ద ప్రమాదం
- ఆటోలో స్కూల్ పిల్లలు
- ప్రమాదకర స్థాయికి కొన రోడ్
- పట్టించుకోని పాలకులు



**మచిలీపట్నం రూరల్:**
మచిలీపట్నం మండలం కొన రహదారిలో ఆటో అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. మచిలీపట్నం శివగంగ ప్రాంతంలో కాన్వెంట్ నుండి ఇరవై మందికి పైగా చిన్నారులతో కొన గ్రామం వెళుతున్న ఆటో ఎదురుగా వస్తున్న మరో వాహనం కు దారి ఇచ్చే క్రమంలో అదుపు తప్పింది. ఆటో పక్కకి ఒరిగి ఆగిపోవడం తో పెద్ద ప్రమాదం తప్పింది. ఆటోలో ఇరవైకి మందికి పైగా చిన్నారులు వుండగా, ఎవరికి గాయాలు కాలేదు. ప్రమాదాన్ని గమనించిన కృష్ణా విశ్వవిద్యాలయం సిబ్బంది ఆటో లో ఇరుక్కుపోయిన పిల్లలను బయటకు తీసుకొచ్చారు. కొన రహదారి పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిన పాలకులకు పట్టడం లేదని దిగువ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మార్గంలో కృష్ణా విశ్వవిద్యాలయం వుండగా అందులో పదిహేను వందల మంది విద్యార్థులు రెండు వందల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దిగువున పోలాటితిప్ప, పాతేరు, పల్లి తుమ్మకపాలెం, కొన గ్రామాలు ఉన్నాయి. అయినా రోడ్డు విస్తరణపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడం శోచనీయం. ఈ మార్గంలో భారత్ సాల్ట్ పరిశ్రమ లారీలు, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ విస్తరణ కోసం కొండ రాళ్ళు, బండ రాళ్ళ లారీలు, చేపల చెరువులు కోసం తీసుకొచ్చే ఫీడ్ లారీలు తో రోడ్డు అద్వానంగా తయారైంది. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరవాలి.



## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో గన్నవరం
# - అగిరిపల్లి రోడ్డుకు మోక్షం

- గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం,మహానాడు:**
ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో బిబి.గూడెం – తోటపల్లి రోడ్డు కి మోక్షం లభించింది.ఈ రోడ్డు పై ప్రయాణించెందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ రహదారి కాంట్రాక్టర్ తో మాట్లాడి రూ.20 లక్షల వ్యయం తో ఈ రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం మరమత్తు పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో రూ.29 కోట్లు ఈ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయ్యాయని అన్నారు . బిబి గూడెం ఫ్లై ఓవర్ నుండి తోటపల్లి వరకు 9 .4 కిమీ మేర ఆర్అండ్ బి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ చెప్పారు .కొంత మేర పనులు చేసినప్పటికీ కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నం కు వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. దింతో ఆయన పనులు ఆపేసారని చెప్పారు. ప్రజల ఇబ్బందుల్ని గుర్తించిన తాను కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టమైన హామీ ఇవ్వటంతో తనపై నమ్మకం ఉంచి రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారని అన్నారు.

ఈ రోడ్డు లో రెండు కిలోమీటర్లు నూజివీడు పరిధిలో ఉంటుందని, మిగతా 7 కిలోమీటర్లు గన్నవరం నియోజకవర్గ పరిధికి వస్తుందన్నారు. తనపై. నమ్మకం తో రూ.20 లక్షల వ్యయంతో ప్రస్తుతం రోడ్డు మరమత్తులు చేసేందుకు కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. రోడ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని వెల్లడించారు.

## జెత్వానీ నన్ను డబ్బు కోసం
# బ్లాక్ మెయిల్ చేస్తోంది

- అర్ధనగ్న ఫొటో నాది కాదు
- ఆ ఫొటోను ఫోరెన్సిక్ పంపుకోవచ్చు
- 'జెత్వానీ' కేసు తొలిసారి స్పందించిన కుక్కల విద్యాసాగర్



**అమరావతి,మహానాడు:**
ముంబై నటి జెత్వానీ చేస్తున్న ఆరోపణలను కుక్కల విద్యా సాగర్ ఖండించారు. ఈ వ్యవహారంపై ఆయన తొలిసారి ఓ మీడియాతో మాట్లాడారు. 'నేను ముంబైలో వ్యాపారం చేస్తున్నప్పుడు ఆమె నాకు పరిచయ మైంది. అప్పట్లో ఫొటోలు దిగాను. 2014 నుంచి జెత్వానీ నన్ను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేస్తోంది. ఆమె చూపిస్తున్న అర్ధనగ్న ఫొటో నాది కాదు. మార్ఫింగ్ చేసి బెదిరించడం ఆమెకు అలవాటు. ఆ ఫొటోను ఫోరెన్సిక్ పంపుకోవచ్చు' అని తెలిపారు.

# మీ సేవలో మరో 9 సేవలు

- ఇకనుంచి ఆ సర్టిఫికెట్లు ఆన్ లైన్‌లోనే జారీ

**హైదరాబాద్,మహానాడు:**
రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'మీ సేవ'లో మరో 9 సేవలను చేర్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్నాళ్లుగా తాసిల్దార్ కార్యాలయంలో మాన్యువల్‌గా అందిస్తున్న సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెస్తున్నట్టు సీసీఎల్ఏ కార్యాలయం ప్రకటించింది.

కొత్తగా.. గ్యాప్ సర్టిఫికెట్, పౌరుల పేరు మార్పు, మైనార్టీ సర్టిఫికెట్, మరోసారి సర్టిఫికెట్ల జారీ (రీ ఇష్యూ), క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు, మార్కెట్ విలువపై సర్టిఫైడ్ కాపీ, పాత రికార్డుల కాపీలు (ఖాస్రా/సెస్సాలా పహాణీ), 1బీ సర్టిఫైడ్ కాపీలు ఇకపై ఆన్ లైన్‌లో మీసేవ ద్వారా అందజేయ నున్నారు.

# మియావకీ విధానంలో వనాల అభివృద్ధి

- తక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో పచ్చదనం పెంపు
- మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి
- రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యతను తీసుకుందాం
- గత ప్రభుత్వ హయాంలో రూ.19 వేల కోట్ల ఎర్రచందనం, సహజ వనరలు దోపిడీ
- మేం పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తాం
- శుక్రవారం మంగళగిరిలో జరిగిన వనమహోత్సవంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబునాయుడితో కలిసి పాల్గొని, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి, మహానాడు:**
'అరణ్య కాండమ్ చదివితే మొక్కలు, చెట్ల విశిష్టత తెలుస్తుంది. చెట్లు నుంచి మనం ప్రతి రోజూ ఎంత ప్రయోజనం పొందుతున్నామో అర్థం అవుతుంది. వృక్షాలకు మనం ఎంత రుణపడ్డామో తెలుస్తుంది. చెట్టును పదిమంది సంతానంతో సమానంగా చూస్తారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటి పెద్ద కొడుకుగా భావిస్తారు. ఓ చెట్టు చేసే మేలు అంతాఇంతా కాదు. పచ్చదనంతో రాష్ట్రం సుంద రంగా, శుభకరంగా ఉంటే అది ప్రజలందరికీ మంచి ద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.

శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎకో పార్కులో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. దేశీయ జాతులైన వేప, గానుగ, రావి చెట్లను కల యికగా చేసి నాటారు. మొక్కలను పెంచి, వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని ప్రతిన బూనారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ....

"పర్యావరణాన్ని ప్రేమించి, దాన్ని పరిరక్షించడం నా మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఓ మొక్కను నాటి, దాని పరిరక్షణ బాధ్యతలు తీసుకోవడం



అదృష్టంగా భావిస్తాను. ప్రతి ఏటా నేను సొంతంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ చూసేవాడిని. ఇప్పుడు ప్రభుత్వం తరపున రాష్ట్రం మొత్తం మీద కోటి మొక్కలు నాటే మహా క్రతువు ప్రారంభించడం సంతోషంగా ఉంది. వన మహోత్సవ సమయంలో వరుణుడు కూడా కరుణ చూపడం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది.

**చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకుందాం**

ఒక చెట్టును కూల్చడం తేలిక. కాని అది పెరడగానికి ఏళ్లు పడుతుంది. మూడు కాళ్ల ముదుసలి అని చిన్నప్పుడు పాఠం ఉండేది. ఓ ముదుసలి వ్యక్తి తినేసిన మామిడి టెంకను ఓ దారిలో నాటుతుంటే అటువైపుగా వెళ్తున్న మహారాజు ఆ ముదుసలిని చూసి నవ్వుతాడు. ఈ వయసులో కూడా మామిడి ఫలాలు అనుభవించడానికి చెట్లను నాటుతున్నాడని అవహేళన చేస్తాడు. కానీ ముదుసలి తాత నవ్వుతూ నేను మొక్కను నాటుతోంది ఫలాల కోసం కాదు... భావితరాల కోసం అని చెబుతాడు.

**ఆ మాట సత్యం. ప్రతి ఒక్కరూ భావితరాల కోసం మొక్కలు నాటాలి.**

ముఖ్యమంత్రి ద్వారా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయాలని భావించాము. ముఖ్యమంత్రి పాఠశాల విద్యార్థుల ద్వారా చేయిద్దాము. భావి తరాలకు పచ్చ దనం ప్రాముఖ్యం తెలుస్తుందనే ఆలోచనతో చేశారు. భావి తరాలు ఉన్నతంగా ఉండాలనే ఆలోచన ఉంది. మనం ఎంత జాగ్రత్తగా గత తరాల నుంచి ప్రకృతిని పొందామో.. అంతే జాగ్రత్తగా భావి తరాలకు అందించాలి.

గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెట్లు నరికేసింది. చెట్టు నరకడం తేలికే. అయితే ఒక చెట్టు పెరగడం ఎంతో కష్టం. ఆ చెట్టు ఇచ్చే ఫలితాలు ఎంతో విలు వైనవి. మన రాష్ట్రంలో 29 శాతం పచ్చదనం ఉంది. దీన్ని 50 శాతానికి పెంచాలి. దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. నవంబరు నెల కార్తీక వనసమారాధనల వరకు ఈ వన మహోత్సవం సాగుతుంది. అప్పటి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి, అవి పెద్దవి అయ్యేలా సంరక్షణ కూడా తీసుకోవాలి. సమష్టిగా మొక్కలను పెంచడం మేలు. మొక్కలను నాటిన వెంటనే పెద్దవి కావు కానీ... వాటి ఫలాలు వచ్చే తరానికి అందుతాయి.

కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటేలా చూడాలి. తక్కువ స్థలంలో, అడవులు పెంచే పద్ధతిని అవలంభించాలి. జపాన్ కు కెందిన మియావకీ ఫారెస్ట్ మెథడ్‌లో తక్కువ విస్తీర్ణంలో, తక్కువ ఖర్చుతో అడవుల్ని పెంచే పద్ధతి ఉంది. ఈ పద్ధతి వల్ల వేగంగా అడవులు, పచ్చదనం పెరుగు తుంది. రాబోయే అయిదేళ్లలో అడవులను తలపించే వనాలు సిద్ధం అవుతాయి. వీటిపై ప్రతి ఒక్కరం దృష్టిపెడదాం. దీనిపై ఓ విధానాన్ని, సూచనలను ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు ప్రజలకు చెబుతాం" అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీఏసురత్నం, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, పేదల భూములు వైసీపీ కబ్జా!

- గ్రీవెన్స్‌లో న్యాయం కోసం వేడుకోలు
- ధితులకు నేతల హామీ

**మంగళగిరి, మహానాడు:**
గత అరాచక పాలన వల్ల అంధకారంలో ఉన్న రాష్ట్రంలో వెలుగులు నింపడమే లక్ష్యంగా... ప్రజాసేవే పరామావధిగా.. ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయంగా.. ప్రజా బంధువు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే అడుగులు వేయగా.. అధినేత సంకల్పానికి తోడై మంత్రులు నేతలంతా ముందుకు సాగుతున్నామని మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ అన్నారు.

మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యాలయంలో వారు అర్జీలు స్వీకరించారు. సంబంధిత అర్జీలపై అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు కృషి చేశామన్నారు. పరిశీలించి పరిష్కరించాల్సిన అర్జీలను ఆయాశాఖలకు పంపి పరిష్కారానికి ఆదేశించా మన్నారు.

గత ప్రభుత్వం ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని.. నాటి పాలకులు ప్రజలపై దెయ్యాల్లా పడి పీడించారని.. ప్రజల రక్తం తాగి ప్రశ్నిస్తే వారి ప్రాణాలు తీశారని నేతలు విమర్శించారు. నేడు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏ చిన్న సమస్య ఉన్నా తమ సమస్యకు పరిష్కారం దొరకుతుందన్న నమ్మకంతో ప్రజలు కూటమి నేతల వద్దకు క్యూ కడుతున్నారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించి వారి ముఖాల్లో ఆనందం చిరునవ్వులు చూడటమే తమ ధ్యేయమన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం నిమిత్తం చెక్కులు అందించారు.

2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 1986 లో ప్రభుత్వం ఇచ్చిన భూములు దాదాపు 430 ఎకరాలను ఆ పార్టీ నేతలు కబ్జా చేశారని శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం పోలే పల్లి గ్రామానికి చెందిన బాధితులు అంజినప్ప, మారెప్ప, సాదరి గొవిందప్ప, యలవ నారాయణప్ప ఆదేమ్మ, బుడ్డయ్యలు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుండి తమ భూములను విడిపించాలని నేతలను వేడుకున్నారు.







హిందూపురం మండలం జంగాలపల్లికి చెందిన అలివేలమ్మ, చిన్నతిమ్మరాయప్ప, అశ్వర్థప్పలు నేడు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీని ఇస్తూ.. వైసీపీ నేత నరసింహులు తమ భూములను కాజేయాలని తమకు





మంజూరైన 1బిలను రద్దుచేయించి పొలంలోకి వెళితే తమను కొడుతున్నారని.. అతనికి పోలీసులు సహకరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని బాధితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీకి చెందిన బి.గీత, పి.జయమ్మ, చెంచు లక్ష్మి, జయలక్ష్మిలు విజ్ఞప్తి చేస్తూ.. తమ ఇళ్లు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో పోతున్నాయని.. దానికి సంబంధించిన పరిహారం ఇవ్వడానికి వైసీపీ నేతలతో రేణిగుంట రెవెన్యూ అధికారి కోటేశ్వరరావు కుమ్మక్కై లంచం డిమాండ్ చేశారని.. తాము ఇవ్వలేమని చెప్పడంతో..తమకు రావాల్సిన పరిహారాన్ని తగ్గిం చేశారని.. తమ పక్కన ఉన్న వైసీపీ నేతలకు చెందిన రేకుల షెడ్‌కు మాత్రం రూ. 18,00,000 లక్షలు కొంత మందికి 40 లక్షల నుండి 60 లక్షల వరకు ఇంటికి మంజూరు చేయించారని.. తమకు న్యాయం చేయాలని వారు గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం నారా యణపల్లె గ్రామానికి చెందిన పొత్తూరి రవికుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని.. తమ గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని.. గ్రామానికి ఇంత వరకు రోడ్డు లేదని.. దయచేసి తమ గ్రామానికి రోడ్డు వేయాలని రవికుమార్ నేతలకు వినతి పత్రం ఇచ్చారు.

తాను తన మద్దతుదారులు టీడీపీలో చేరడంతో టాంజానియాకు వెళ్ళిన తనకొడుకుపై అక్కడకు పంపిన ఏజెంట్ వైసీపీ సానుకూలపరుడు కావడంతో అక్కడ అక్రమ కేసులు పెట్టించారని.. తన కుమారుడిని తిరిగి ఇండియాకు రప్పించాలని సత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండలం తంగేడు కుంట గ్రామాని చెందిన సోమశేకర్ రెడ్డి గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లికి చెందిన జూటూరు మంగమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాను పేదరాలునని తనకు యాక్సిడెంట్ లో కాలు చేయి విరిగాయని ఎటువంటి పనులు చేసుకోలేనని, తనకు పింఛన్ పెట్టించవలసిందిగా ఆమె అర్థించారు.

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సిద్దనకిచామ పల్లెలో ఎంపీపీ స్కూల్ లో పనిచేస్తున్న హెడ్ మాస్టర్ వైసీపీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ.. బడిపిల్లలను ఇబ్బంది పెడుతున్నారని దాన్ని ఎంఈవో దృష్టికి తీసుకెళ్లామని.. అతనిపై చర్యలు తీసుకోవాలని ఆగ్రామానికి చెందిన నారాయణ, రోశయ్యలు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 31, ఆగస్టు 2024



## సీఎం రేవంత్‌కు వేములవాడ అర్చకుల ఆశీర్వచనం

హైదరాబాద్, మహానాడు:

ప్రభుత్వ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వేములవాడ ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. వేములవాడ ఆలయ విస్తరణకు బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించినందుకు సీఎంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని సీఎంకు ఆలయ అర్చకులు తెలిపారు.

వెంటనే వెళ్ళి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులు ఉన్నారు.





## త్వరితగతిన బైపాస్, రహదారుల నిర్మాణాలు

- సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని, ఎన్ హెచ్ ఏ ఐ పీడీతో పెమ్మసాని

గుంటూరు, మహానాడు:

కాజా - గొల్లపూడి, చిలకలూరిపేట బైపాస్ నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి... పెదకాకాని వద్ద గుంటూరు ప్రవేశ మార్గం టెండర్ల పని పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్.హెచ్. ఏ. ఐ) గుంటూరు పి.డి పార్వతీశం గుంటూరులోని స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా పెదకాకాని నుంచి గుంటూరు లోకి ప్రవేశించే మార్గం ఏర్పాటు చేయడంపైన నేషనల్ హైవే అధికారులతో పెమ్మసాని మాట్లాడారు. గుంటూరులోకి రాకపోకలు సాగించే విధంగా ఆ మార్గాన్ని సుగమం చేయాలని, త్వరలోనే టెండర్లు పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే గుంటూరు పరిసరాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో ప్రారంభమైన, ప్రారంభం కాకుండా ఆగిన పలు నిర్మాణాలన్ని త్వరలో పూర్తి కావాలని పెమ్మసాని ఆదేశించారు.

రాజధాని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు జరుగుతున్నాయని, వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగించే ఈ తరుణంలో ప్రస్తుతం కరకట్ట మార్గం ఒకటే అందుబాటులో ఉంది. ఈ క్రమంలో భవిష్యత్తు రద్దీ దృష్ట్యా రాజధాని ప్రాంతాల్లో రాకపోకలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణంపై పెమ్మసాని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహదారుల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటేనే పనులు వేగవంతం అవుతాయని ఈ సందర్భంగా సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సపోర్ట్ అవసరమైనా తాను సహకరిస్తానని పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.

## వాలీబాల్ ఆడుతుండగా ఎమ్మెల్యే పోటీకి పిలుపు

- స్పీకర్ అయ్యన్న పాత్రుడు

అనకాపల్లి, మహానాడు:

నలభై సంవత్సరాల కిందట నర్సీపట్నంలో వాలీబాల్ ఆడుతున్న సమయంలో ఎమ్మెల్యేకి పోటీ చేసేలా నాకు ఎన్టీఆర్ నుంచి పిలుపొచ్చిందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అందువల్ల నా ఎమ్మెల్యే పదవి స్పోర్ట్స్ కోటా కింద వచ్చిందని భావిస్తుంటానన్నారు.

అనకాపల్లిలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 11వ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం కరువైందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, ప్రత్యేక నిధులు కేటాయింపు జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఎక్కువ శాతం ఉద్యోగాలు ఉన్నాయని, అందువల్ల యువకులంతా ఆటలపై దృష్టి ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.




అదేవిధంగా అందరూ వీటిని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ప్రత్యేక నిధుల కేటాయింపునకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెడితే, క్షేత్రస్థాయిలో దీన్ని అమలయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.







## బొందుగూడలో 50 విద్యార్థినులకు అస్వస్థత!

అరకులో, మహానాడు: అరకులోయ నియోజకవర్గం డంబ్రిగూడ మండలం, బొందుగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠ శాలలో కలుషిత ఆహారం తిని 50 మంది విద్యార్థినులు అస్వ స్థతకు గురయ్యారు. స్థానికులు అరకులోయ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు.

### స్పందించిన సీఎం కార్యాలయం

అమరావతి, మహానాడు: గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు జిల్లా అధికారులతో మాట్లాడారు.

అనారోగ్యంతో అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడారు. వారిని అప్రమత్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## గాజువాక శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో ప్రమాదం!





గాజువాక, మహానాడు:

విశాఖపట్నం దరి గాజువాక శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో శుక్రవారం రాత్రి ప్రమాదం సంభవించింది. విష వాయువులు పీల్చడంతో ఐదుగురికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాయే మోదీ లక్ష్యం

- బీజేపీ ఏపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

విజయవాడ, మహానాడు:

కేంద్ర కేబినెట్ నిర్ణయాలు వికసిత ఆంధ్రప్రదేశ్‌కి ఆలంబనగా ఉన్నాయని, ఏపీ లైఫ్ లైన్ పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తికి రూ.12,157 కోట్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఏపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం 'వికసిత భారత్ - వికసిత్ ఆంధ్ర లక్ష్యంగా ప్రధాని మోడీ - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు' అనే అంశం పైన ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకా... ఆయన ఏమన్నారంటే.. కోపర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌లను మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు. ఈ రెండు పారిశ్రామిక నోడ్‌ల ద్వారా రాయలసీమలో లక్ష మంది యువత ఉద్యోగాలు పొందేందుకు ఇవి ఉపయోగపడతాయి.. రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక అమరావతి నిర్మాణానికి బహుళ పక్ష ఏజెన్సీల ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 15,000 కోట్లు సమకూర్చడంతో రాజధాని పనులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందే లక్ష్యాన్ని సీఎం చంద్రబాబు ప్రకటిస్తే, దాన్ని వాస్తవం చేయడానికి పీఎం మోడీ సహకరిస్తున్నారు.

ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రాంతాల రోడ్, రైల్, వాటర్, ఎయిర్ రవాణా సౌకర్యాలను దొనకొండ, కనిగిరి పారిశ్రామిక వాడలకు అనుసంధానం చేస్తూ సమ్మిళిత అభివృద్ధి డ్రాఫ్ట్ ని సీఎం చంద్రబాబుకి అందించాం. ప్రకాశం జిల్లా సమ్మిళిత అభివృద్ధి డ్రాఫ్ట్‌ని పరిశీలించి నివేదిక ఇవ్వమని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. భవిష్యతులో ప్రకాశం జిల్లా సమ్మిళిత అభివృద్ధి డ్రాఫ్ట్ తరహా మోడల్ ను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు తయారు చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తాం.

### పోలవరం

ఏపీ లైఫ్ లైన్ పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తికి రూ.12,157 కోట్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం. నరేంద్ర మోదీజీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసం 1.04.2014 నుండి ఇప్పటివరకు రూ. 14,419 కోట్లు విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను రాబోయే నాలుగేళ్ళలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండర్ల ప్రక్రియ వల్ల ఈ ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది, ప్రాజెక్ట్ నిర్మాణం ఆలస్యం దృష్ట్యా



డయాఫ్రం వాల్ దెబ్బతిని కేంద్ర ప్రభుత్వం పైన 1000 కోట్లు అదనపు భారం పడింది.

పోలవరం ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు, కోట్లాది ప్రజలకు మంచినీరు, పారిశ్రామిక అవసరాల కోసం నీటి సరఫరాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 960 మెగావాట్ల జలవిద్యుత్ వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణం మొదటి దశ పూర్తి అవ్వగానే రెండో దశ పూర్తికి అంచనా వేసి కేంద్రం నిధులు ఇవ్వడానికి సమ్మతి తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ, సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో బహుళ ప్రయోజన పోలవరం ప్రాజెక్ట్ వచ్చే నాలుగేళ్ళలో పూర్తి కానుంది.

### పారిశ్రామిక నోడ్‌లు

ఇది కాకుండా, దేశంలోని 12 పారిశ్రామిక నోడ్‌లలో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ కింద కోపర్తి, బెంగళూరు -హైదరాబాద్ పరిధిలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్



లను పూర్తి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వికాసిత్ భారత్‌లో భాగంగా వికాసిత్ ఆంధ్ర కోసం, ఈ 2 స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి మొత్తం సహాయం సుమారు రూ. 5,000 కోట్లుతో అవసరమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. ఇవికాక నక్కపల్లి, మచిలీపట్టణం, దొనకొండ, ఏర్పేడు, హిందూపూర్ పారిశ్రామిక నోడులను, కనిగిరి నిమ్జ్ సమీప భవిష్యత్ లో ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి అవుతాయి.

### ఆంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీక అమరావతి

రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక అమరావతి నిర్మాణానికి బహుళ పక్ష ఏజెన్సీల ద్వారా రూ. 15000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి సమకూరుస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తమ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఇంతకు ముందు రాజధాని నిర్మాణానికి 2500 కోట్లు గ్రాంట్, 25 వేల కోట్ల ఔటర్ రింగ్ రోడ్, అమరావతి నుండి 20 వేల కోట్ల అనంతపురం ఎక్స్ప్రెస్ వే, విజయవాడ కోసం తూర్పు, పశ్చిమ బైపాస్, బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ , కనకదుర్గ ఫ్లై ఓవర్ తో పాటు అమరావతిని స్మార్ట్ సిటీ, హెరిటేజ్ సిటీగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి నిధులు విడుదల చేసింది. అవసరాన్ని బట్టి రాజధాని నిర్మాణం కోసం మరిన్ని నిధులను సమకూర్చడానికి హామీ ఇచ్చారు.

రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతులకు మొదటి అమ్మకం పైన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు విలువ దాదాపు 25 వేల కోట్లు వరకు వుండే అవకాశం ఉంది.

ప్రకాశం జిల్లా సమ్మిళిత అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకి అందించిన డ్రాఫ్ట్ ను ఈ ప్రెస్ మీట్ నోట్ కు జతపరచడమైనది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, అభివృద్ధికి కట్టుబడి ఉంది. వికసిత ఆంధ్రప్రదేశ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీకి ఉన్న శ్రద్ధకు మేం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ్మిళిత సుస్థిర వృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు వినియోగిస్తారనడంలో సందేహం లేదు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 31, ఆగస్టు 2024

# 4 కారిడార్లుగా విశాఖ మెట్రో



**విశాఖపట్నం, మహానాడు:**

విశాఖపట్నంలో నాలుగు కారిడార్లుగా మెట్రో రైలు మార్గం నిర్మాణం కానుంది. కారిడార్-1: విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.40కి.మీ, 29 స్టేషన్లు, కారిడార్-2: గురుద్వారా నుంచి పాత పోస్టాఫీస్ వరకు 5.07కి.మీ, 6 స్టేషన్లు, కారిడార్-3: తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75కి.మీ, 7 స్టేషన్లు, కారిడార్ 4: కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30.67కి.మీ, 12 స్టేషన్లు( రెండో దశలో రూ.5734కోట్లతో నిర్మిస్తారు), తొలిదశలో రూ.11, 498 కోట్లతో 3 కారిడార్లు చేపడతారు.



# 10 కోట్ల మందిని బీజేపీ సభ్యులుగా మార్చడమే లక్ష్యం

- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మహానాడు:**

దేశవ్యాప్తంగా 10 కోట్ల మందిని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సభ్యులుగా మార్చడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తలపెట్టాలని, ప్రపంచంలోనే అత్యధిక సభ్యుల గల ఏకైక పార్టీ బీజేపీ అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. స్థానిక నాగోలులోని శుభం కన్వెన్షన్ హాలులో జరుగుతున్న వివిధ మోర్చాల సభ్యత్వ నమోదు వర్క్ షాపు కార్యక్రమంలో బండి సంజయ్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. తెలంగాణలో అత్యధిక మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించండి.. 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ చేయండి... బీజేపీ సభ్యులుగా చేరండి.. తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి 77 లక్షల ఓట్లు వచ్చినయ్.. 77 లక్షల మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించేందుకు ప్రయత్నించండి.. కార్యకర్తల కష్టంవల్లే మోదీ ప్రధాని అయ్యారు. నేను ఎంపీనయ్యాను.. కార్యకర్తలు తలుచుకుంటేనే బీజేపీ సభ్యత్వ లక్ష్యం నెరవేరుతుంది. పాతబస్తీలో లక్ష మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించండి.. ఓల్డ్ సిటీని న్యూసిటీగా మారుద్దాం.

ఒక్కో మోర్చాకు నిర్దేశించిన సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమించినోళ్లకు ప్రధానితో సన్మానం చేయిస్తా.. బీజేపీకి, ఇతర పార్టీలకు ఉన్న తేడాను వివరించి బీజేపీ సభ్యులుగా మార్చండి.. దేశాన్ని ముక్కలు చేసిన పార్టీ కాంగ్రెస్.. 370 ఆర్టికల్, బాబ్రీ మసీదు, వక్ఫ్, మైనారిటీ చట్టాలతోపాటు కుటుంబ పాలన, రాచరిక పోకడలతో దేశ, ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టిన పార్టీ కాంగ్రెస్.. సిద్ధాంతం కోసం మంత్రి పదవులనే వదులుకున్న పార్టీ బీజేపీ.. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతాన్ని అమలు చేసి 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి కలిగించిన పార్టీ బీజేపీ.. దేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని దీన్ దయాళ్ ఆశిస్తే... అమలు చేసిన ఘనత ప్రధాని వాజ్ పేయి దే. 370 ఆర్టికల్ రద్దు కోసం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం చేస్తే... ఆ స్ఫూర్తితో 370 ఆర్టికల్ ను రద్దు చేసిన మహనీయుడు నరేంద్ర మోదీ. మహిళలకు సమాన హక్కులు, వేతనాలివ్వాలని పార్లమెంట్ లో అంబేద్కర్ అడిగితే...అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మహిళలకు చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీజేపీదే. ఉచిత బియ్యం పొందుతున్న 80 కోట్ల మంది బీజేపీ సభ్యులుగా మారండి.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పొందిన ప్రతి మహిళ బీజేపీ సభ్యులుగా మార్చండి. బీజేపీ ప్రభుత్వ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరినీ బీజేపీ సభ్యులుగా మార్చండి. కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు ఈ దేశానికి చేసిన త్యాగాలేమిటి? ఇందిరా, రాజీవ్, సోనియా, రాహుల్ గాంధీల కుటుంబ పార్టీ కాంగ్రెస్. తెలంగాణ కోసం 1400 మంది యువత బలిదానం చేస్తే... వాళ్ల త్యాగాలతో అధికారాన్ని అనుభవించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదే... కాంగ్రెస్ చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. హైడ్రా కూల్చివేతల విషయంలో ఒవైసీకి ఒక న్యాయం? ఇతరులకు మరో న్యాయమా? సకలం చెరువును ఆక్రమించిన ఒవైసీ విద్యా సంస్థలకు ఎందుకు నోటీసులివ్వరు? మా సంస్థలపై చెయ్యేస్తే అంతు చూస్తామని ఒవైసీ బెదిరిస్తే చేతులు ముడుచుకు కూర్చోవడానికి సిగ్గులేదా? ఒవైసీ అరాచకాలను అణిచివేసి హిందువులకు భరోసా కల్పించేందుకే పాతబస్తీ నుండి ప్రజాసంగ్రామ యాత్ర స్టార్ట్ చేసి సత్తా చాటినం.. ఎస్టీలపై బీఆర్ఎస్ చేసిన అరాచకాలు ఇంకా నా కళ్ల ముందు మెదులుతున్నాయి.

వడ్ల కొనుగోలు కేంద్రాలకు వెళితే బీఆర్ఎస్ చేసిన దాడుల్లో రైతుల, కార్యకర్తల తలలు పగిలిన దారుణ సంఘటనను మర్చిపోదామా? ప్రజా సంగ్రామ యాత్రపై బీఆర్ఎస్ గూండాలు దాడి చేసి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఘటనను మరువలేం.. బీఆర్ఎస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సిగ్గులేకుండా బీఆర్ఎస్ పార్టీ డ్రామాలాడుతోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ విలీనం ప్రసక్తే లేదు... ఆ పార్టీ అంతు చూస్తాం.

2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ ఓ పెద్ద డ్రామా కంపెనీ. బీజేపీ కుటుంబ, అవినీతి పాలనకు వ్యతిరేకం... కలలో కూడా బీఆర్ఎస్ తో కలిసే ప్రసక్తే లేదు. కుటుంబ పాలన, అవినీతికి మారుపేరైన బీఆర్ఎస్ ను బీజేపీలో ఎందుకు చేర్చుకుంటాం? కుటుంబ పాలన, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే.. ఆ రెండు పార్టీలు విలీనం కావడం తథ్యం.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

**- మంత్రి లోకేష్**

**విశాఖపట్నం, మహానాడు:** ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి లోకేష్ ను కలిసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, నాయకులు చేరుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన మంత్రి... అందరి సమస్యలు వింటూ వారి నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## హిడెన్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశం

కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై మంత్రి లోకేష్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిడెన్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించాను. విచారణలో తప్పు చేశారని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు. ఇటువంటి ఘటనలు కాలేజీల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చాను. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి.





# విద్యార్థుల ప్రోగ్రెషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం

- చంద్రంపాలెం జడ్పీహెచ్ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- సమస్యలపై విద్యార్థుల నుంచి ఆరా
- మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, మహానాడు:**

బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో భారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.



## నెల్సన్ మండేలా గురించి తెలుసా?

చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వివిధ సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని ఆ విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్ట్ బుక్ లోని ఓ పేరా చదివి వినిపించారు. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్ లో ఏం అర్థమైందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. ఆ పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులందరూ సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు మహాత్మా గాంధీ ఎలానో నెల్సన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమర యోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రెషన్ లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు.

## సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి

పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంతో నీరు నిలవడాన్ని గమనించారు. ఆ క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో



మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్ రోడ్డు దాటాల్సి వస్తోందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ



విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు. సైన్స్ ల్యాబ్ లో ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలా ఉంది, టీవీలు పని చేస్తున్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయులు సరిగా పాఠాలు బోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏవిధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని ముక్తకంఠంతో విద్యార్థులు చెప్పారు.

## మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు

పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో మంచినీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలో నీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది



విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాలుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పులిహోరలో కర్రీ గట్టిగా ఉంది

మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారా లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులిహోరలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాలా అని విద్యార్థులను సరదగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారు చేశారని అడిగారు. తామే తయారు చేశామని విద్యార్థులు చెప్పగా.. వెరీగుడ్ అని కొనియాడారు. భవిష్యత్ లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# 60 లక్షల మొక్కలు ఉన్నాయంటే నేను రాజీనామా చేస్తా...

- రెడ్ క్రాస్, గ్రీన్ క్రాప్ లను రివైజ్ చేయండి
- గత ప్రభుత్వంలో మొక్కలు నరికిన వారిపై చర్యలేవి?
- స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**అనకాపల్లి, మహానాడు:**

అధికారులు నాటిన 60 లక్షల మొక్కలు పూర్తిస్థాయిలో ఉన్నాయంటే నేను నా పదవికి రాజీనామా చేస్తానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. వన మహెూత్సవంలో భాగంగా అనకాపల్లి, ఎన్టీఆర్ మార్కెట్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో 60 లక్షల మొక్కలు నాటినట్టు అధికారులు చెబుతున్నారని, క్షేత్రస్థాయిలో చూస్తే దీనికి భిన్నమైన పరిస్థితులుంటున్నాయన్నారు. మొక్కలు నాటడం అనే కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమిత మౌతోందన్నారు. గతంలో తాను అటవీ మంత్రిగా ఉన్న సమయంలో రెడ్ క్రాస్, గ్రీన్ క్రాప్, ఎన్సీసీ వంటి విద్యార్థి విభాగాలతో ప్రత్యేకంగా ఒకే రోజు లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకునేవారమన్నారు. ప్రస్తుతం వాటన్నింటినీ పటిష్ఠం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.

జిల్లాలో నాలుగు లక్షల మంది డ్వాక్రా మహిళలను మొక్కల పెంపకంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు వద్దన కొన్ని జాతుల మొక్కలను



నాటవద్దన్నారు. అన్ని కళాశాలల్లో మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు మీద చెట్లను ఇష్టారాజ్యంగా నరికేవారని, దీనిపై ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకున్నారో సభకు చెప్పాలని డిమాండ్ చేశారు. సామాన్య రైతు తన పొలంలో వేప, టేకు చెట్టు పెంచుకుంటే నరికేందుకు అనుమతి కోసం అటవీ అధికారులు నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

ఒకవేళ అటవీ అధికారులు చెప్పకుండా నరికితే ఎక్కువ ఫైన్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని గుర్తు చేశారు. రోడ్డు వెడల్పు చేసినప్పుడు చెట్లు నరికితే.. వాటిని తిరిగి పెంచేందుకు ప్రత్యేకంగా పనిలోనే నిధుల కేటాయింపు జరిగేలా అనకాపల్లి జిల్లా నుంచే శ్రీకారం చుట్టాలని కోరారు. వన మహెూత్సవంలో భాగంగా మెడిసిన్ ప్లాంట్ తో పాటు వెదురు వనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటికొక మొక్క పెంచేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడాదికి పది శాతం మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటే, ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రం పచ్చగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి వారి ఇంటి పరిసర ప్రాంతాలలో ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ వారే తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు చాలా పట్టుదలతో ఉన్నారని, దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## టింబర్ డిపోల్లో స్మగ్లింగ్

నర్సీపట్నం అటవీ అధికారుల సహకారంతో టింబర్ డిపోల్లో పెద్ద ఎత్తున స్మగ్లింగ్ జరుగుతోందని ఆరోపించారు. దీనికి సంబంధించిన వివరాలతో పాటు అవినీతికి పాల్పడే అధికారుల జాబితాను డీఎఫ్ఓకు అందించారు. దీనిపై వెంటనే విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ కృష్ణన్, డీఎఫ్వో ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, యలమంచిలి వారి సందేశం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ క్రిష్ణనన్ , డీఎఫ్వో జగన్నాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.